మరిన్ని కథనాల
కోసం
యూట్యూబ్‌లో
ప్రసారమవుతున్న
మీ
SREECHAKRA
NewsTVని
వీక్షించవచ్చు.
ప్లీజ్. సబ్‌స్క్రైబ్. లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 284 | కర్నూలు | మంగళవారం నవంబర్11 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

విలేకరులు కావలెను
శ్రీచక్ర
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

# ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం

**కుప్పం దశ మార్చేలా ప్రాజెక్టులు**
**22,330 మందికి ఉపాధి కల్పన**
**ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**
**పలు పరిశ్రమలకు శంకుస్థాపన**
**వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం**



అమరావతి,నవంబర్8 ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.

# ఎమ్మెల్యేలు సరిగ్గా పనిచేయడం లేదు

**48 మంది ఎమ్మెల్యేలలో నిర్లక్ష్యం**
**ప్రభుత్వ కార్యక్రమాల పట్ల తీవ్ర అశ్రద్ధ**
**వికపోవడంతో నోటీసులు జారీ చేస్తాం**
**పెన్షన్ల పంపిణీకీ దూరం ఉంటున్నారు**
**పనితీరు మారకపోతే పక్కనపెట్టేస్తాం**
**ఎమ్మెల్యేలపై సీఎం చంద్రబాబు సీరియస్**

అమరావతి,నవంబర్8(ఆర్ఎన్ఎ): టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వికపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు.




# తుఫాను పరిహారంపై మంత్రి కీలక ప్రకటన

అమలాపురం, నవంబర్ 8: మొంథా తుఫాను సమయంలో జిల్లా అధికార యంత్రాంగం సమర్థవంతంగా పని చేసిందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కొనియాడారు. శనివారం నాడు డీఆర్‌సీ సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటివరకూ ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా పునరావాస కేంద్రం నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు ప్రతి ఒక్క కుటుంబానికి రూ.3000, 25 కేజీల బియ్యం, నిత్యావసరాలు ఇచ్చి పంపించామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో హెక్టారుకు రూ.20వేల పరిహారం ఉండగా.. వైసీపీ ప్రభుత్వం రూ.17 వేలకు తగ్గించిందని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రూ.25 వేలు చేశామని అన్నారు.గత వైసీపీ ప్రభుత్వం చేసిన రీసర్వే వల్ల చాలా సమస్యలు ఉత్పన్నమయ్యాయని తెలిపారు. వారు చేసిన రీసర్వే వల్ల అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, చాలా ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలకు అతి ప్రధానమైన సమస్య గోదావరి డెల్టా కాలువలని తెలిపారు. ఈ డెల్టా పంట కాలువలు పూడుకుపోవడం వల్ల వ్యవసాయాలు పాడవుతున్నాయని చెప్పారు. ఎంత డబ్బు ఖర్చయినా సరే ఒక ప్రాజెక్ట్ రూపంలో తీసుకొని నీటిపారుదల వ్యవస్థను బాగు చేసేందుకు ప్రభుత్వ ఆలోచిస్తోందన్నారు. దీని కోసం సమగ్ర సర్వే చేసేందుకు రూ.12 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.



# భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయే

**పూర్తి చేసేది కూడా తామే**
**భక్త కనకదాసు జయంతిలో మంత్రి లోకేశ్**



అనంతపురం,నవంబర్8 భైరవానితిప్ప ప్రారంభించింది టీడీపీయేనని.. పూర్తి చేసేది కూడా టీడీపీనేనని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరై ఆయన కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. భక్త కనకదాస జయంతి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా భక్త కనకదాస సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని చెప్పారు. ఆ మహనీయుని జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. భగవాన్ కృష్ణుడిని కూడా కనకదాసు తన వైపు తిప్పుకున్నారని కొనియాడారు. అహంకారం ఎప్పుడు తగ్గుతుందో ఆరోజే మోక్షం కల్గుతుందని కనకదాస చెప్పారు. కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస జయంతిలో పాల్గొనడం, భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆర్డీటీకి త్వరలోనే ఎఫ్ సీఆర్ఏ రెన్యూవల్ చేయిస్తున్నామని లోకేష్ తెలిపారు. ఆర్డీటీ సంస్థకు మరింత ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాకు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటుందని చెప్పారు. తమ తాత, మామయ్యలను గెలిపించి అసెంబ్లీకి పంపారని గుర్తుచేశారు. ఈ నేలకు తాము ఎంత చేసినా తక్కువే అని చెప్పారు. జీవితాంతం జిల్లా ప్రజలకు రుణపడి ఉంటామన్నారు. కురుబలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. కురుబలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 300కోట్లు ఇచ్చామన్నారు. కురుబలకు రాజకీయంగా, ఆర్థికంగా స్వాతంత్రం తెచ్చింది టీడీపీనేనని చెప్పారు. 2019 నుంచి 24 వరకు చీకటి రోజులు చూశామని లోకేష్ విమర్శించారు. అనేక మంది బీసీలపై (మిగతా 8 లో)

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

**ఇద్దరు ఉగ్రవాదుల హతం**


న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లో భద్రతా దళాలు ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టాయి. కుప్వారా జిల్లాలో శనివారం ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. జిల్లాలోని కీరన్ సెక్టర్‌లో ఉగ్రమూకలు చొరబాట్లకు ప్రయత్నిస్తున్నాయన్న నిఘా సమాచారంతో భద్రతా దళాలు శుక్రవారం రంగంలోకి దిగాయి. ఈ క్రమంలో శనివారం భద్రతాదళాలు తమ కంటపడగానే ఉగ్రమూకలు కాల్పులకు తెగబడ్డాయి. ప్రతిగా భద్రతాదళాలు కూడా కాల్పులు జరిపి ఉగ్రవాదులను మట్టుపెట్టాయి. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా వెల్లడించాయి. ప్రస్తుతం పరిసర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నాయి కాగా, నెల రోజుల క్రితం కూడా కుప్వారాలో ఉగ్రవాదులు భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు ప్రయత్నించారు. భద్రతా దళాలు దీటుగా స్పందించి ఇద్దరు ఉగ్రవాదులను మట్టుపెట్టాయి. అనుమానాస్పద కదలికలు కనిపించడంతో భద్రతా దళాలు అప్రమత్తమై వారిని అంతమొందించాయని అధికారులు తెలిపారు. భారత్, పాక్ మధ్య జమ్మూకశ్మీర్‌లో 740 కిలోమీటర్ల మేర నియంత్రణ రేఖ ఉన్న విషయం తెలిసిందే. బారాముల్లా, కుప్వారా, బందిపోరా జిల్లాలతో పాటు జమ్మూ జిల్లాలోని కొంత భాగంలో నియంత్రణ రేఖ ఉంది.


# ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

**కీలక స్మగ్లర్లను ఇప్పటికే గుర్తించాం**
**ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగేది లేదు**
**అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరిక**
**అటవీ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష**



అమరావతి,నవంబర్8 ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు.



హైదరాబాద్, నవంబర్ 10 (శ్రీచక్ర): హైదరాబాద్ లో ఇటీవల జరిగిన న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్ లో ఒక సంవత్సరపు పిల్లలకు నిర్వహించిన బేబీ క్రాలింగ్ రేసులో బేబీ సయ్యద్ జైన్ అష్రఫ్ మొదటి స్థానం దక్కించుకుని గోల్డ్ మెడల్ పొందాడు. ఈ బాబు డా.జావేద్ అష్రఫ్ మరియు డా. షాహిరాల పుత్రుడు. రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఖాజా మొహియుద్దీన్ మనవడు. గతంలో 3 నెలల వయస్సులో నిర్వహించిన వెల్ బేబీ షోలో కూడా ఈ బాబు ప్రథమ బహుమతి దక్కించుకున్నాడు. కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

# సంపాదకీయం

## ప్రభుత్వ సంక్షోభ హాస్టళ్లు !

సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా మారుతున్నాయి. ఉమ్మడి ఏపిలో ఎలా ఉన్నాయో..ఇప్పుడు రాష్ట్రం రెండుగా విడిపోయాక కూడా వాటి స్వరూప స్వభావాలు మారలేదు. పిల్లల పేరు చెప్పి కొందరు పందికొక్కుల్లా బలుస్తున్నారు. వార్డెన్లు భయం లేకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. అన్నింటికి మించి సంక్షేమ హాస్టళ్లో కాలం వెళ్లదీస్తున్న పిల్లల జీవితం ఎప్పుడు ఎలా ముగుస్తుందో తెలియడం లేదు. అమ్మాయిలైతే బలవంతపు అత్యాచారాలకు గురవుతున్నారు. ఇదో రకమైన హింస. ఇందులో బయటకు వచ్చే కేసులు కొన్ని మాత్రమే. ఇకపోతే సరైన ఆహారం ఉండదు. సరైన వసతి ఉండదు. నాసిరకం ఆహారంతో వాంతులు విరేచనాలతో ఆస్పత్రి పాలు కావడం, అందులో కొందరు మృత్యువాత పడడం... తలంలిదండరులకు క్షోభ మిగల్చడం అన్నది భేతాళ కథల్లా సాగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ హాస్టళ్లు అధ్వాన్నంగా ఉన్నాయి. హాస్టళ్లలో ఉండే పిల్లలను పురుగుల్లా చూస్తున్నారు. ఎలాంటి రక్షణ ఉండదు. తల్లిదండ్రులకు దూరంగా ఇక్కడ ఇంత తింటూ చదువుకుందామని వచ్చిన వారికి ఈసడింపులు షరామామూలే. పదేళ్లపాటు తెలంగాణను ఏలిన కల్వకుంట్ల కుటుంబం హాస్టళ్లను బాగుచేసివుంటే ఇవాళ జరుగుతున్న ఘోరాలు జరిగేవా అన్నది ఆలోచించాలి. కానీ వారు చేయలేదు. తమ కాలంలో జరిగిన అనర్థాలే ఇప్పుడూ జరుగుతున్నాయి. వీటిపై గగ్గోలు పెట్టడం కెటిఆర్, హరీష్ రావులకు అలవాటయ్యింది. ఎపిలో కూడా ఇంతకుమించి ఘటనలు జరుగుతున్నాయి. ఘనత వహించిన చంద్రబాబు పాలనలో కూడా వాటి రూపురేఖలు ఏమీ మారడం లేదు. విద్య,వైద్యానికి పెద్దపీట వేయాల్సిన పాలకులు ఓట్ బ్యాంకు రాజకీయాలతో డబ్బు వృధా చేసే పథకాలను మోస్తున్నారు. ఇకపోతే అక్షరాస్యతలో బాగా వెనుకబడిన గిరిజన ప్రాంతాలపై ప్రేమ ఒలకబోయడమే తప్ప నిజంగానే వారిని ఉద్ధరించే కార్యక్రమాలు శూన్యం. గిరిజన ప్రాంతాలలో అక్షరాస్యత పెంచాలనే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 గిరిజనులకు విద్య, రక్షణ, సదుపాయాలు కల్పించాలని పేర్కొంది.గిరిజనుల విద్య కోసం చేసిన కృషిని కూడా విస్మరించలేం. అయితే అది వారు స్వయంగా ఎదిగేలా చేయడం లేదన్నదే బాధ. ఈ క్రమంలో ఆశ్రమ, గురుకుల పాఠశాలలు, గిరిజన ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పి అక్షరాస్యత కోసం, విద్య కోసం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసినా వాటిని బలోపేతం చేయడంలో ఇరు రాష్ట్రాల్లో పాలకులు విఫలం అయ్యారు. గిరిజనులకు విద్యను అందిస్తూ వారిని అన్ని విధాలా సామాజిక వివక్షతల నుంచి, దోపిడీ నుంచి రక్షించాల్సి ఉంది. వారు చదువుసంధ్య లేక కేవలం గూడేలకు పరిమితం కాకుండా చూడాలి. షెడ్యూలు ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను ప్రకటించింది. అయినా వారి గూడాలకు నేటికీ రోడ్డు లేదు. సరైన చదువు, వైద్యం లేదు. అనేక ప్రాంతాల్లో గిరిజన హాస్టళ్లు బాలారిష్టాలతోనే కొనసాగుతున్నాయని ఆయా ప్రాంతాలలో జరిగే సంఘటనలే నిరూపిస్తున్నాయి. నేటికీ గిరిజన ప్రాంతాల నుండి ఆసుపత్రికి రావాలంటే డోలీ మోతలు చూస్తున్నాము. ఆ ప్రాంత ప్రజలపైగల బాధ్యతా రాహిత్యం విద్యార్థులు చదువుకునే సంక్షేమ గృహాలపై కూడా కొనసాగుతున్నది. ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్నపుడు తాగునీరు లేక, మరుగుదొడ్లు లేక రోగాల బారినపడి చనిపోయిన ఘటనలను చూశాం. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని కురుపాం మండల కేంద్రంలోగల గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన ఘటన వరకు రాష్ట్రాన్ని కుదిపివేశాయి. ఇద్దరు బాలికలు చనిపోవడం, 138 మంది పచ్చ కామెర్లతో ఆసుపత్రిపాలు కావడం సంక్షేమ హాస్టళ్ల పట్ల ప్రభుత్వం ఏ విధంగా శ్రద్ధ చూపుతున్నదో అర్థం అవుతున్నది. క్వాంటం కంప్యూటింగ్, ఎఐ అంటూ నిత్యం వ్లలె వేస్తున్న చంద్రబాబు ఈ హాస్టల్ల దుస్తజతి తెలుసుకోక పోవడం దురదృష్టకరం. తెలుగు రాష్ట్రాల్లో గిరిజన సంక్షేమ హాస్టళ్లు ఎక్కువ శాతం సౌకర్యాల లేమితో కునారిల్లుతున్నాయి. బాలికల వసతి గృహాలు సరిపడినన్ని లేక అత్యంత దయనీయంగా వున్నాయి.. పాఠాలు బోధించడానికి, బాలికలు నిద్రించడానికి, సామానులు భద్రపరచడానికి, భోజనాలు చేయడానికి అన్నింటికీ ఒకటి రెండు గదులతో సరిపుచ్చు తున్నారు. చెప్పాలంటే గురుకులాలు సమస్యల నిలయాలుగా ఉన్నాయి. బాలికల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేందుకు ఒక్క ఆశ్రమ పాఠశాలలో కూడా ఏ.ఎన్.ఎం లు లేరు. గురుకులాలలో ఉన్నప్పటికీ తగిన మందులు, సౌకర్యాలు కల్పించడంలేదు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు భయపడి ఆందోళనతో స్వంత డబ్బులతో ఆరోగ్య కార్యకర్తలను నియమించుకుంటున్నారు. రెండు దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. పాలకులు మారుతున్నా పరిస్థితులు మారడం లేదు. వార్డెన్ పోస్టులు శాశ్వత ప్రాతిపదికన లేనందున ఉపాధ్యాయులే ఒకవైపు బోధన మరోవైపు, పిల్లల బాధ్యత చూడటం జరుగుతోంది. వైద్యపరమైన సేవలు అందించడానికి సిబ్బంది లోపం కూడా విద్యార్థులకు శాపంగా మారుతున్నది. విద్యార్థుల అనారోగ్య పరిస్థితులలో మెడికల్ ఖర్చు భరించేందుకు తగిన నిధిని సమకూర్చడం లేదు. సంక్షేమ హాస్టళ్లలో చిన్నపిల్లల ఆలనా పాలన చూసే ఆయాలు గాని, టీచర్లు గాని ప్రత్యేకంగా లేకపోవడం వలన పిల్లల మానసిక, శారీరక, విద్యాపరమైన అంశాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. నిజానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలను ఏర్పాటు చేసి గుణాత్మక విద్యను అందివ్వాలి. తద్వారా సామాజికంగా, ఆర్థికంగా మెరుగైన జీవన పరిస్థితులు కల్పించాలి. బడులు లేక, ఉన్నాబడుల్లో టీచర్లు లేక, అసంపూర్ణ భవనాలు, చాలీచాలని వసతులు ఎక్కడికి వెళ్లినా దర్శనమిస్తున్నాయి.

# ఇంప్రాపర్ రెడ్రెస్సల్ ఉండకూడదు

**అర్జిదారుడితో జిల్లా అధికారి స్వయంగా మాట్లాడడంతో పాటు ఎండార్స్మెంట్ ఇవ్వాలి లాగిన్ లోకి వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా చూడాలి:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు ఇంప్రాపర్ రెడ్రెస్సల్ ఉండకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పిజిఆర్ఎస్ , స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ అంశాలపై జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎంతో నమ్మకంతో వారి సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ఎంతో దూరం నుండి పిజిఆర్ఎస్ కి వచ్చి అర్జీలు ఇస్తున్నారని, వారి నమ్మకం వమ్ము చేయకుండా జిల్లా అధికారులు బాధ్యతతో, మానవతా కోణంలో వారి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి స్వయంగా అర్జిదారులకు కాల్ చేసి మాట్లాడి వారి సమస్యను వివరించి ఎండార్స్మెంట్ స్వయంగా లేదా వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. అదే విధంగా ఇంప్రాపర్ రెడ్రెస్సల్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అటువంటివి జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రీ ఓపెన్ లాంటివి కూడా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు.. ఇంప్రాపర్ రెడ్రెస్సల్ చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ముందుగా విజయవాడ సిఎంఓ కార్యాలయం నుండి చీఫ్ గ్రీవెన్స్ ఆఫీసర్ చిన్నా రావు కలెక్టర్ తో మాట్లాడుతూ అర్జీదారులకు హెచ్వోడీలు స్వయంగా కాల్ చేసి మాట్లాడి ఏదైనా పరిష్కరించలేకపోయినట్లైతే ఎందుచేత పరిష్కరించలేకపోతున్నాము అనే విషయాన్ని వారికి వివరించాలని, ఎండార్స్మెంట్ స్వయంగా ఇవ్వాలని , ఇంప్రాపర్ రెడ్రెస్సల్ చేయకూడదని అని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. పురోగతి పై కలెక్టర్ సంబంధిత ఈఆర్ఓ లను ఆరా తీశారు. బి ఎల్ వో లు ఇంటింటికి వెళ్లి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, పి జి ఆర్ ఎస్ నోడల్ అధికారి దీప్తి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.


# కర్నూలులో మంత్రి అచ్చెన్నాయుడుకి ఘన స్వాగతం





కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి మరియు మత్స్యశాఖా మంత్రి కె. అచ్చెన్నాయుడుని సోమవారం స్థానిక మౌర్య ఇన్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారిని జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మరియు తెదేపా శ్రేణులు ఘనంగా ఆహ్వానించారు. మంత్రిగారిని స్వాగతించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.మంత్రిగారు జిల్లా పర్యటనలో నేడు ఉదయం గం.నుండి 12.30ని. వరకు కర్నూలు విమానాశ్రయం నందు, వాణిజ్య పైలట్ల శిక్షణ కోసం విమాన శిక్షణ సంస్థ (ఎఫ్టీఓ) నిర్మాణం నిమిత్తం జరగబోవు కార్యక్రమంలో పాల్గొననున్నారు. అనంతరం జిల్లాలో రైతు సమస్యలు, పంట పరిస్థితులు, సాగునీటి అవసరాలు, ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించనున్నారు. స్థానిక ప్రజలు, నాయకులు మంత్రిగారి పర్యటనపై హర్షం వ్యక్తం చేసి, జిల్లా వ్యవసాయ రంగ అభివృద్ధికి ఇది మరింత దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, డీసీఎంఎస్ చైర్మన్ మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు పట్టణంలోని తూతూ మంత్రంగా సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు విక్రయాలు, పట్టించుకోని వ్యవసాయ శాఖ, సంబంధిత అధికారులు,








ఎమ్మిగనూరు, నవంబర్, 10( శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణంలోని శివమూర్తి,మురారి, నటరాజ, మిల్లులకు వచ్చే సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేస్తారనుకుంటే ఇక్కడ విచ్చేసిన సీసీఐ అధికారులు మాత్రం ఏదో ఒకటి కొర్రి పెట్టిగొగ్గి ఉంది తేమశాతం ఎక్కువ ఉంది అని చెప్పి ఏదో ఒక కొర్రి షాక్ తో అన్నదాతలు తీసుకొచ్చిన పత్తిని ఇక్కడ పనిచేస్తున్న సిసిఐ అధికారులు ఎమ్మిగనూరు పట్టణంలోని ఒక్కొక్క మిల్లు దగ్గరకు 30 వాహనాలు వస్తే వాటిలో కేవలం 15 వాహనాలను మాత్రమే కొనుగోలు చేసి మిగతా 15 వాహనాలకు ఏదో ఒక కొర్రి పెట్టి, ఏదో ఒక సాకుతో మేము కొనుగోలు చేయలేమంటూ చేతులెత్తేస్తున్నా ఇక్కడ సీసీఐ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు డివిజన్ ప్రాంత నియోజకవర్గ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సోమవారం రోజు శివ మూర్తి మిల్లకు 25 వాహనాలు వస్తే వాటిలో కేవలం 15 వాహనాలను మాత్రమే సీసీఐ అధికారులు కొనుగోలు చేసినట్లు అక్కడ పనిచేస్తున్న ఒక అధికారి "శ్రీ చక్ర ప్రతినిధితో" వెల్లడించారు. అన్నదాతలు తీసుకొచ్చిన పత్తిని సిసిఐ ద్వారా ప్రభుత్వానికి విక్రయించాలనుకుంటే ఇక్కడ పనిచేస్తున్న సిసిఐ అధికారులు మాత్రం ఎమ్మిగనూరు పట్టణంలోని పత్తి మిల్లర్ల యజమానులతో కుమ్మక్కై తూతూ మంత్రంగా సీసీఐ అధికారులకు వచ్చిన పత్తిని ఏదో ఒక సాకులతో కొనుగోలు చేయకుండా ప్రైవేట్ మిల్లర్లు యజమానులకు అమ్ముకోండి అని చెప్పి వారు గుట్టు చప్పుడు కాకుండా వెళ్లిపోవడం ఎంతవరకు సమంజసమని పలు గ్రామీణ ప్రాంతా రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రైవేట్ మిల్లర్ల వ్యక్తులు అయితే అన్నదాతలు తీసుకొచ్చిన పత్తిని ఇష్టం వచ్చినట్లు ధరలు రాసి క్వింటానికి 6000 రూపాయలు నుండి 7వేల రూపాయలు వరకు మాత్రమే కొనుగోలు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమేమో అన్నదాతలకు ఎన్నో కుంటి సాకులు పెట్టి, ఎన్నో సవా లక్ష కొర్రీలను పెట్టి అన్నదాతలు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించకుండా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందంటూ చెప్పడం అది సిసిఐ అధికారుల ద్వారా పత్తికి ఎన్నో కొర్రీలు పెట్టి అన్నదాతలు పండించిన పంటను కొనుగోలు చేయకుండా తూతూ మంత్రంగా కొనుగోలు చేయడం ఎంతవరకు సమంజసమని అన్నదాతలు కూటమి ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ పని చేస్తున్న సీసీఐ అధికారులు మాత్రం అన్నదాతలు తీసుకొచ్చిన ప్రతి ఒక్క వాహనముని కొనుగోలు చేయకుండా ఏదో ఒక కుంటి శాఖలతో తూతూ మంత్రంగా కొనుగోలు చేసి చేతులు దులుపుకుంటున్న ఇలాంటి సీసీఐ అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి అన్నదాతలు మీడియా ముఖంగా విన్నవించుకుంటున్నారు. ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కుంటి సాకులు చెబుతున్న సి సి ఐ ప్రభుత్వ అధికారులపై వెంటనే చర్యలు తీసుకొని వారిని వెంటనే భర్త రఫ్ చేసి ఉద్యోగం నుండి తొలగించాలని పలు గ్రామీణ ప్రాంతా రైతులు, అన్నదాతలు, మహిళలు, రైతుకూలీ సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నగరం లోని ఏ, బి, సి క్యాంపుల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు భూమిని గుర్తించండి :రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్






కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): కర్నూలు నగరం లోని ఏ, బి,సి క్యాంపుల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటుకు భూమి గుర్తింపు అంశంపై జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో మంత్రి టీజీ భరత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందన్నారు. ఆ మేరకు ప్రజలందరికీ అందుబాటు లో ఉండే విధంగా హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేసేందుకు కర్నూలు నగరం లోని ఏ, బి, సి క్యాంపుల్లో ఎక్కడ అనువుగా ఉంటే అక్కడ భూమిని గుర్తించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.. సమావేశంలో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్వో వెంకట నారాయణమ్మ, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ సునీల్ రెడ్డి, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ క్రీడలో రాణించిన క్రీడాకారులను అభినందించిన మంత్రి టి.జి. భరత్



కర్నూలు స్పోర్ట్స్, నవంబర్ 10 (శ్రీచక్ర) : రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి టి.జి. భరత్ సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అండర్?17 నరసరావుపేట, అండర్?19 వైజాగ్, విజయవాడలో మాస్టర్ స్విమ్మర్స్ గేమ్స్‌లో విజేతలైన 12 మంది క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి టి.జి. భరత్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో గర్వకారణం అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ధైర్యం, పట్టుదల వంటి విలువలు పెంపొందుతాయన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నామన్నారు. మంత్రి టి.జి. భరత్ క్రీడాకారులను సత్కరిస్తూ, శిక్షణ ఇచ్చిన కోచ్ నటరాజ రావు, తల్లిదండ్రుల కృషిని మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.డి.వో భూపతి రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**మనోబంధు కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్మానసిక సమస్యలతో బాధపడుతూ రహదారులపై తిరుగుతున్న వ్యక్తుల రక్షణ పునరావాసమే లక్ష్యంజిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

తిరుపతి,నవంబర్ 10(శ్రీచక్ర): రాష్ట్రవ్యాప్తంగా మానసిక సమస్యలతో బాధపడుతూ రహదారులపై తిరుగుతున్న వ్యక్తుల రక్షణ,పునరావాసమే లక్ష్యంగా మనోబంధు ఫౌండేషన్ ఏపి రెడ్ క్రాస్ తో సంయుక్తంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మనోబంధు కార్యక్రమ పోస్టర్ ను రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. దగ్గుమాటి శ్రీహరిరావు,జిల్లా కార్యదర్శి డా.జి.ప్రథీత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బాలకృష్ణ నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై తిరుగుతున్న మానసిక రోగులను గుర్తించి, వారిని సురక్షితంగా రక్షించి, కడపలోని పునరావాస కేంద్రానికి తరలించి చికిత్స అందించి, మళ్లీ సమాజంలోకి చేర్చడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు.మనో బంధు ఫౌండేషన్ రాష్ట్రవ్యాప్తంగా తిరిగే మానసిక రోగులను గుర్తించి, తక్షణ చర్యలు తీసుకుని, ప్రత్యేక అంబ్యులెన్స్ లో కడప పునరావాస కేంద్రానికి తరలిస్తోందని, అక్కడ వారికి వైద్యం, మానసిక చికిత్స,సామాజిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యం మెరుగుపడిన తరువాత వారిని కుటుంబ సభ్యుల వద్దకు లేదా సమాజంలోకి తిరిగి చేరుకునేలా ఫౌండేషన్ సహకరిస్తోందని తెలిపారు.బలహీన వర్గాల జీవనగౌరవాన్ని పునరుద్ధరించే దిశలో ఇది ఒక అర్ధవంతమైన అడుగని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కర్నూలు జిల్లా కలెక్టర్ ని కలిసిన పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి



కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సోమవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం బొల్లవరం మరియు ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామాల్లో పలు సమస్యలపై గ్రామ నాయకులతో కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ సిరిని కలిసి సమస్యను వివరించి అర్జీని అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి,కల్లూరు అర్బన్ 28వ వార్డు కార్పొరేటర్ నారాయణ రెడ్డి,పాలకొలను రమేష్ ,బొల్లవరం చాంద్ బాషా,గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## అర్జీల పరిష్కారంలో అలసత్వం తగదు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీల పరిష్కారంలో అలసత్వం తగదని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్ఎస్‌కి 23 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి నాగశివ ప్రసాద్, ఎంఈ మనోహర్, డిసిపి వెంకటరమణ,ఆర్ఓజునైద్,కార్యదర్శినాగరాజు, టిడ్కో అధికారులు పెంచలయ్య, మధు, సిఎంఎం భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్కూల్ గేమ్స్ టైక్వాండోలో జిల్లాకు పతకాలు

### అభినందించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు స్పోర్ట్స్, నవంబర్ 10 (శ్రీచక్ర) : కడప జిల్లా రైల్వే కోడూరులో జరిగిన బాలికల అండర్ -19, ఏలూరులో జరిగిన అండర్ - 17 విభాగంలో రాష్ట్ర స్కూల్ గేమ్స్ టైక్వాండో పోటీలలో పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో పతకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అభినందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర స్థాయి అండర్ -19 విభాగంలో సుగందిని వెండి పతకం, ఇంద్రాణి కాంస్య పతకం సాధించారన్నారు. అలాగే ఏలూరులో నిర్వహించిన అండర్ -17 విభాగంలో లేఖ్యశ్రీ చందన వెండి పతకం, నక్షత్ర కాంస్య పతకం, రేవంత్ కాంస్య పతకం సాధించారన్నారు. జిల్లా క్రీడాకారులను ఈ విధంగా మంచి సాధన చేయించి జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని పతకాలు వచ్చేలా కృషి చేసిన కోచ్ షబ్బీర్ హుస్సేన్ ను ఆమె అభినందించారు. ప్రస్తుత సమాజంలో బాలికలకు టైక్వాండో లాంటి క్రీడల సాధన చేయడం చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, డిఎస్డిఒ భూపతి రావు, అండర్ -19 సెక్రటరీ రాఘవేంద్ర, అండర్ -17 సెక్రెటరీ కృష్ణ, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు సభ్యునిగా పీవీ శివారెడ్డి నియామకం

మార్కాపురం నవంబర్ 10 శ్రీ చక్రమార్కాపురం.ఒంగోలు...ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు సభ్యునిగా బీజేపీ మాజీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పి.వి.శివారెడ్డి నియమితులయ్యారు..ఈ మేరకు ఆయనకు సోమవారం న ప్రభుత్వం నుండి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.. ఈ నేపథ్యంలో పీవీ శివారెడ్డికి పలువురు బిజెపి నాయకులు, కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలి

## రీ ఓపెన్ కేసులు ఉండకూడదు:జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి





కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): పిజిఆర్ఎస్ లో నచ్చినఅర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లోను అర్జీల పరిష్కారంలో గడువు దాటకూడదని జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ లో రీ ఓపెన్ శాతం 50 శాతం ఉందన్నారు.. రీ ఓపెన్ కేసులు ఉ ఒడకూడదని, రీ ఓపెన్ కేసుల శాతం 0 ఉండాలన్నారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. పబ్లిక్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, డి ఎం హెచ్ ఓ, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ లోఆడిట్ ప్రక్రియ ఎక్కువ పెండింగ్ లో ఉందని, అర్జీలను ఆడిట్ చేయడంలో అలసత్వం ఉండకూదన్నారు... ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు.. అర్జిదారులతో స్వయంగా మాట్లాడి వారికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 5, కర్నూలు ఆర్డీఓ వద్ద 9, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7,సర్వే ఏడి వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 2, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ వద్ద 2, సివిల్ సప్లైస్ వద్ద 2, పంచాయతీ రాజ్, డి ఆర్ డి ఏ పిడి, ఏపిఐఐసి జెడ్ఎం ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం :కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్




కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 99 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని నేను బయో మెడికల్ కోర్సు పూర్తి చేశాను. కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు , సి.క్యాంపుకు చెందిన రాఘవరెడ్డి 1 లక్ష రూపాయలు తీసుకొని మోసం చేశాడని అనంతపురం జిల్లా, తాడిపత్రికి చెందిన నరసింహులు ఫిర్యాదు చేశారు. నాకు తెలిసిన నవీన్ కుమార్ కువైట్ లో పని చేస్తున్నాడు. వీసా ఇప్పిస్తానని చెప్పి రూ. 30 వేలు తీసుకొని మోసం చేశాడని న్యాయం చేయాలని కర్నూలు, లక్ష్మీనగర్ కు చెందిన సాధిక్ ఫిర్యాదు చేశారు. ప్రియాంక, దీలిప్ లు కలిసి బెంగుళూరు లోని బుజ్ వర్క్ లో ప్రవేట్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తా మని రూ. 17 లక్షలు , హైదరాబాద్ కు చెందిన శ్రీకాంత్, వేణులు కలిసి ఆస్ట్రలైట్ కంపెనీ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ .12 లక్షలు తీసుకుని చాలా మంది యువకులను మోసం చేశారని కర్నూలు, జోహారాపురంకు చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. నేను రాత్రి వేళ రొట్టెలు చేసి అమ్మి సంపాందించిన డబ్బులలో రూ .2,500/- ప్రతినెలా శంకర్ అనే వ్యక్తి కర్నూలు పాతబస్టాండ్ దగ్గర దీపక్ లక్కీ గోల్డ్ స్కీమ్ పేరుతో కట్టించుకున్నారు. తిరిగి డబ్బులు ఇవ్వలేదు, బంగారం ఇవ్వలేదు. మోసం చేసి వెళ్ళి పోయాడని న్యాయం చేయాలని కర్నూలు, సి. క్యాంపుకు చెందిన లక్ష్మీ ఫిర్యాదు చేశారు.. నా ఆరోగ్యం సరిగా లేదు, మూడవ కుమార్తె ధనలక్ష్మీ నా ఇంటిని ఆక్రమించుకోవాలని నన్ను ఇంటి నుంచి బయటికి పంపించిందని, న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన నరసమ్మ ఫిర్యాదు చేశారు. 22 నెలల నుండి ఇంటి బాడుగ (అద్దె) ఇవ్వకుండా, ఇళ్ళు ఖాళీ చేయకుండా లక్ష్మీదేవి ఇబ్బందులకు గురి చేస్తోందని, న్యాయం చేయాలని కర్నూలుకు చెందిన పెద్దఅయ్యమ్మ ఫిర్యాదు చేశారు.ఆదోని డిమార్ట్ వెనుకభాగంలో రోడ్డు వర్క్ చేసి నిలిపిన నా టిప్పర్ ఎపి39టిజె5609 ను తెలియని వ్యక్తులు దొంగలించారని వెతికించి న్యాయం చేయాలని ఆదోనికి చెందిన మల్లికార్జున ఫిర్యాదుచేశారు.ప్రజా ఫిర్యాదులపరిష్కారవేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , సిఐలు శివశంకర్, రామకృష్ణలు పాల్గొన్నారు.

## కర్నూలు పూల మార్కెట్‌లో పారదర్శక వ్యవస్థ, రైతులకు న్యాయం కల్పించాలంటూ విశ్వహిందూ పరిషత్ & బజరంగ్ దళ్ నాయకుల వినతి



కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): కర్నూలు పూల మార్కెట్‌లో రైతులు, మహిళా పూలకార్మికులు మరియు చిన్న వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై విశ్వహిందూ పరిషత్ ? బజరంగ్ దళ్ ప్రతినిధులు ఈరోజు కర్నూలు మున్సిపల్ కమిషనర్ ని కలసి ఫిర్యాదు పత్రాన్ని సమర్పించారు. పూల మార్కెట్‌లో కొందరు దళారీలు ఆధిపత్యం చూపడంతో రైతులు తగిన ధరలు పొందలేకపోతున్నారు. షాపుల కేటాయింపులో పారదర్శకత లేకపోవడం, మహిళా పూలకార్మికులకు సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. వీరు కమిషనర్ కి సమర్పించిన అభ్యర్థనలు ఇలా ఉ న్నాయి: దళారీల ఆధిపత్యం తగ్గించి రైతులకు నేరుగా అమ్ముకునే స్వేచ్ఛ ఇవ్వాలి. షాపుల కేటాయింపులో పారదర్శక విధానం (లాటరీ లేదా బహిరంగ వేలం) అమలు చేయాలి. మహిళా పూలకార్మికులకు వర్షం, ఎండల నుంచి రక్షణ కలిగిన స్థలాలు కేటాయించాలి. మార్కెట్ నిర్వహణ కమిటీలో అన్ని వర్గాలకు సమాన ప్రతినిధ్యం కల్పించాలి. మార్కెట్ పర్యవేక్షణ కోసం ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి. మున్సిపల్ కమిషనర్ ఈ ఫిర్యాదును స్వీకరించి, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డి, గోవిందరాజులు, రాంబాబు మరియు బజరంగ్ దళ్ నాయకులు సాయినాథ్, హరికృష్ణ, అర్జున్, గుజరాతి సురేష్ తదితరులు పాల్గొన్నారు.


## భిక్షాటన/విక్రయం కొరకు నాలుగేళ్ల పసి బిడ్డను ఎత్తుకెళ్లిన వ్యక్తి అరెస్టు 4 వ పట్టణ సీఐ విక్రమసింహా




కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): ఈనెల 8వ తేదీ నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన కిడ్నాప్ కేసులో ముద్దాయి బోయ మధు తండ్రి పేరు మాదన్న ఇతని స్వగ్రామం వెల్దుర్తి మండలం బుక్కాపురం గ్రామము అయితే ప్రస్తుతం కర్నూలు నాలుగవ పట్టణ పరిధిలోని ముజఫర్ నగర్ ఆటో స్టాండ్ వద్ద నివాసం ఉంటున్నాడు. ఇతనిని సోమవారం ఉదయం 9:30 గంటలకు ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి అరెస్టు చేసి వైద్య పరీక్షలకుడ రిమాండ్కు తరలించారు. ఇందులో బాలిక తల్లి సుమిత్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఇవాళ ఉదయం 9 గంటల సమయంలో పంచలింగాల చెక్పోస్ట్ వద్ద ముద్దాయి బాలికను హైదరాబాద్ తీసుకు వెళ్ళుట కోసమని వేచి చూస్తుండగా ఫోర్త్ టౌన్ సిఐ విక్రమ్ సింహ ఉత్తర్వుల మేరకు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది ముద్దాయి మధును పట్టుకొని అరెస్టు చేసి బాలికను తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగింది. ముద్దాయిని ఇంచార్జ్ మ్యాజిస్ట్రేట్ డోన్ వారి వద్ద హాజరు పెట్టుగా ముద్దాయిని రిమాండ్ కు తరలించడం జరిగిందని సీఐ తెలిపారు.

# 27 మందిపై అక్రమ కేసులు నమోదు దారుణం

## వైఎస్సీపీ నేతలు కాటసాని, ఎస్వీ మోహన్





కర్నూలు, నవంబర్ 10 (శ్రీచక్ర): కర్నూలు ఉపమండల పోలీస్ అధికారి (డీఎస్పీ)కార్యాలయానికి సోమవారం విచారణకు హాజరైన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరికి అండగా నిలిచిన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి మరియు పార్టీ నేతలు.కర్నూలు బస్సు ప్రమాద సంఘటనపై నకిలీ మద్యమే కారణం అని జరిగిన ప్రచారానికి వైఎస్సార్ సిపి కారణం అంటూ వైఎస్సార్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శికి శ్రీహరికి నోటీసులు ఇవ్వడం జరిగింది. కర్నూలు డిఎస్పీ కార్యాలయం విచారణకు హాజరు అయిన వైఎస్సార్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీహరి కల్తీ మద్యం వలనే బససుప్రమాదం జరిగిందని సోషల్ మీడియా ప్రచారం చేసారని కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్ లో 27 మందిపై కేసు నమోదు ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ ప్రతినిధి శ్యామాల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి వెంకట రెడ్డి విచారణకు హాజరయ్యారు.. కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నించే వ్యక్తులపై దౌర్జన్యంగా కేసు నమోదు చేస్తోంది కూటమి ప్రభుత్వం.నియంతన పాలన నడిస్తున్నారు. చంద్రబాబు,నారా లోకేష్ విధానాలపై ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తున్నారు.ప్రభుత్వం తప్పిదాన్ని సరిదిద్దుకోకుండా ప్రశ్నించిన వ్యక్తులపై కేసుల పెట్టి బెదిరించడం సరైన పద్ధతి కాదు.పత్రికలపై సోషల్ మీడియా వ్యక్తులపై కేసు నమోదు చేసి బెదిరింపు రాజకీయాలకు కూటమి ప్రభుత్వం పాల్పడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వి మోహన్ రెడ్డి, యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి, కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్య ,డిప్యూటీ మేయర్,వైయస్ఆర్సీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండపేట సిఐ దొర రాజుకు జనసేన యువనేత పుట్టిన రోజు శుభాకాంక్షలు. శివకృష్ణ ఘనంగా సత్కారం.







కాజులూరు, నవంబర్ 10( శ్రీచక్ర)మండపేట రూరల్ సిఐ పి.దొర రాజు పుట్టినరోజు పురస్కరించుకుని కాజులూరు మండలం జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈమేరకు శివకృష్ణతో పాటు శీల గ్రామం నుండి పలువురు మండపేట తరలివెళ్లారు. ఈసందర్భంగా దొరరాజుకి శాలువా కప్పి బొకే అందజేసి ఘనంగా నత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆరాధించే కేసును కట్ చేయించారు. ఈసందర్భంగా ఒకరుకొకరు కేకుని తినుపించుకుని తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ, బాలింతలకు పాలు రొట్టెలు పంపిణీ





రామచంద్రపురం, నవంబర్ 10( శ్రీచక్ర)రామచంద్రాపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు ,బాలింతలకు ప్రతీ నెలా పంపిణీ చేసే పాలు రొట్టె కార్యక్రమాన్ని పోలిశెట్టి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ కృత్తివేటి పేర్రాజు పంతులు చాటుపుల్ ట్రస్ట్ చైర్మన్ నాయుడు మాస్టారు రామచంద్రాపురం ప్రముఖ న్యాయవాది పోలిశెట్టి శ్రీనివాసరావు , రామచంద్రాపురం పట్టణ జనసేన ఇన్చార్జి గొల్లపల్లి కృష్ణ , రామచంద్రపురం పట్టణ జనసేన కౌన్సిలర్ అంకం శ్రీనివాసరావు ,ఆర్ఆర్ గ్రాండ్ అధినేత కొండేటి శ్రీనివాసరావు, పోలిశెట్టి పెదబాబు జనసేన పార్టీ ఆఫీస్ ఇంచార్జ్ , పడాల లోవరాజు ,మీడియా ఇంచార్జ్ సెనగల వెంకటేశ్వరరావు వార్డు ఇంచార్జ్ రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ ప్రవీణ్ ఆసుపత్రి సిబ్బంది ఎన్ డి ఏ కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.రామచంద్రాపురం నియోజకవర్గం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ప్రతీ నెలా జరుగుతోంది.


## భీమవరం వన్ టౌన్ పరిధిలో జరిగిన జంట హత్యల ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

భీమవరం నవంబర్ 10 (శ్రీ చక్ర)పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం వన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని సుంకర పద్దయ్య వీధిలో ఆదివారం అర్ధరాత్రి సుమారు 1:00 ఏం నుండి 3:00 ఏం మధ్య జరిగిన దారుణమైన జంట హత్యల (డబుల్ మర్డర్) ఘటనకు సంబంధించి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, సోమవారం సంఘటనా స్థలాన్ని సోమవారంస్వయంగా సందర్శించి, క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్పీ నేరం జరిగిన ఇంటిని, చుట్టుపక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించడంలో భాగంగా, క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ అధికారులతో కలిసి ముఖ్యమైన కీలక ఆధారాలను సేకరించారు. అనంతరం, భీమవరం వన్ టౌన్ పోలీసు అధికారులను కేసు దర్యాప్తు పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ దారుణ ఘటనలో, స్థానికుడు గునుపూడి శ్రీనివాస్ (37) తన తల్లి గునుపూడి మహాలక్ష్మి (60), తమ్ముడు గునుపూడి రవితేజ (33) లను కుటుంబ సమస్యల కారణంగా హత్య చేసినట్లు, అంతేకాక నిందితుడి మానసిక స్థితి సరిగా లేనట్లు ప్రాథమిక దర్యాప్తులో తెలిసిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా, జిల్లా ఎస్పీ దర్యాప్తు అధికారులకు తక్షణమే, కేసును అన్ని కోణాల్లో వేగవంతంగా, పారదర్శకంగా దర్యాప్తు చేయాలని, నిందితుడిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట భీమవరం డీఎస్పీ ఆర్. జయసూర్య , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ భీమవరం వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎం. నాగరాజు ఉన్నారు.



# తనుకువాడ మాజీ సొసైటీ అధ్యక్షులు పితానికి మాతృవియోగం

## పలువురు వైసీపీ శ్రేణులు పరామర్శ







కాజులూరు, నవంబర్ 10( శ్రీచక్ర)కాజులూరు మండలం తణుకువాడకు చెందిన స్థానిక పిఏసిఎస్ మాజీ చైర్మెన్, శెలపాక మాజీ ఎంపీటీసి, వైఎస్సార్సీపీ నియోజకవర్గ బీసీసెల్ కన్వీనర్ పితాని సుబ్రహ్మణ్యం మాతృవియోగానికి గురయ్యారు. సుబ్రహ్మణ్యం మాతృమూర్తి మంగయ్యమ్మ(79) ఆదివారం రాత్రి ఇంటివద్ద అనారోగ్యంతో మృతిచెందారు. మంగయ్యమ్మకు ఐదుగురు కుమారులు. ఒక కుమార్తె ఉన్నారు. సుబ్రహ్మణ్యం రెండవ కుమారుడు కాగా పెద్ద కుమారుడు సత్యనారాయణ గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషిచేస్తూ వ్యవసాయం పనులు నిర్వహిస్తున్నారు. మూడవ కుమారుడు పితాని శ్రీనివాస్ న్యాయవాది వృత్తిని నిర్వహిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పోక్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్గా పనిచేసారు. ప్రస్తుతం పార్టీ జిల్లా లీగల్సెల్ కన్వీనర్గా సేవలందిస్తున్నారు. ఇక నాలుగవ కుమారుడు రవిశేఖర్ అమరావతిలోని ఏపీ సెక్రటియేట్లో పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగ భ్యాధతలు నిర్వహిస్తున్నారు. సోమవారం గ్రామంలో మంగయ్యమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ కన్వీనర్ పిల్లి సూర్యప్రకాశ్, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు. మండల పార్టీ అధ్యక్షుడు పిల్లి కృష్ణమూర్తి, పార్టీ జిల్లా కమిటి సభ్యుడు దంగేటి అరుణ్కుమార్, మండల ఎసీసెల్ చైర్మెన్ పోలినాటి సూర్యచంద్రం. ఎంపీటీసి జొన్నకూటి వెంకటేశ్వర్రావు. పోతురాజు బాబురావు. నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు అంతిమ యాత్రలో పాల్గొని మంగయ్యమ్మ మృతికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

# భీమవరం, శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం నియామకం







భీమవరం నవంబర్ 10( శ్రీ చక్ర) భీమవరం, శ్రీకృష్ణ యాదవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం నియమించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంఘం జిల్లా అధ్యక్షులు గొలగాని సత్యనారాయణ విచ్చేసి భీమవరం శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కొండ్రు శ్రీనివాస్ ను అభినందించారు. వీరితోపాటు కార్యదర్శులుగా గోరిపర్తి త్రినాథ్,కిలాని శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఐ.ఏ.ఎస్. యాదవ్, కోరసిక కోటేశ్వరరావు, లోకా సత్యనారాయణ, కోశాధికారిగా పేపేటి పెద్దిరాజు, గొలగాని రమేష్, కన్వీనర్ గా నీలాతి రమేష్, డి ఆర్ కె..ప్రసాద్ లను, సంఘ గౌరవ అధ్యక్షులు నియమించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కొండ్రు శ్రీనివాస్ మాట్లాడుతూ బైపాస్ రోడ్ లోని శ్రీకృష్ణుని ఆలయ నిర్మాణానికి ప్రజా ప్రతినిధుల సహకారంతో సాయ శక్తుల కృషి అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు గోరిపర్తి సత్యనారాయణ,ఎం .వి ఆర్.అప్పాజీ, నమ్మి రామకృష్ణ, గండమని శివరాం, కందుల హనుమ, బిట్ర పెద్దిరాజు, గొలగాని నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక”

**(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా పోలీసు అధికారులు ఆదేశాలు జారీ.........**

**పోలీసు “పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం” కార్యక్రమంలో 16 అర్జీల స్వీకరణ..**





భీమవరం నవంబర్ 10 (శ్రీ చక్ర )ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ మరల మరల అర్జీలు పునరావృతం కాకుండా నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈరోజు నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమంలో కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ–ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం, ఆస్థి తగాదాలు,ఇతర పలు సమస్యలపై మొత్తం 16 అర్జీలను ఎస్పీ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు ,జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ కె.వి.వి.ఎన్ సత్యనారాయణ డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ దేశంశెట్టి వెంకటేశ్వరరావు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విలేకరిపై దాడి చేసిన వారిని తక్షణం అరెస్టు చేయాలి ..- సిపిఎం డిమాండ్

వీరవాసరం నవంబర్ 10 (శ్రీ చక్ర )హిందూపురం ఎంఎల్ఏ బాలకృష్ణ అనుచరులు రోడ్డు నిర్మాణం గురించి వార్త రాసినందుకు జీవించుకోలేక చిలమత్తూరు ప్రజాశక్తి విలేఖరి పై దాడి చేసి కొట్టిన టిడిపి మండల నాయకుడు నాగరాజు యాదవ్ , అతని కుమారుడు హరీష్ తదితరులను తక్షణం అరెస్టు చేయాలని సిపిఎం పార్టీ, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు జుత్తిగ నరసింహమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం వీరవాసరం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో యండమూరి సుబ్బారావు అధ్యక్షతన తూర్పు చెరువు సెంటర్లో ధర్నా చేశారు. ఈ ధర్నాలు పాల్గొన్న నరసింహమూర్తి మాట్లాడుతూ కళ్ళు ఎదుట జరుగుతున్న అన్యాయాలను , అక్రమాలను, దుర్మార్గాలను తెలియజేసే బాధ్యత పత్రికా విలేకరులకు ఉందన్నారు . విలేకరిపై దాడులు అంటే పత్రికా స్వేచ్ఛను హరించడమే అన్నారు . సీసీ రోడ్డు నిర్మాణానికి రూ 45 లక్షలు మంజూరు చేస్తే రూ 25 లక్షలతో ఆ రోడ్డు నాసిరకంగా వేచి సుమారు రూ 20 లక్షలు పని జరగలేదని రాసిన విలేఖరి ఇంటికి వెళ్లి బెదిరించటం, కర్రలతో దుర్మార్గంగా కొట్టడం దుర్మార్గం అన్నారు. ఏ ప్రభుత్వంలో ఎవరు అక్రమాలు చేసిన విలేకరులగా వార్తలు రాస్తే అధికార బలంతో ఎంతకాలం , ఎంతమందిపై దాడులు చేస్తారని ప్రశ్నించారు . ఇటీవల స్పిరిట్ కల్తీమధ్య , అక్రమ మద్యం తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేది టిడిపి పార్టీ కాదా , ఇసుక , మట్టి లాంటి అక్రమ వ్యాపారాలు చేసేది ఎవరిని ప్రశ్నించారు విలేఖరికి రక్షణ కల్పించాలని , అతనికి ఏదైనా జరిగితే ప్రభుత్వం , స్థానిక పోలీసులు బాధ్యత వహించాలని నరసింహమూర్తి హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బాలం విజయ్ కుమార్ ,తాళ్ళూరి రాము ,యాళ్ళబండి నారాయణమూర్తి, కిలాడి సత్యనారాయణ , గొట్టుముక్కల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.




## .నరసాపురంలో శ్రీ సూర్య డిగ్రీ కాలేజ్ లో నవంబర్ 13న మెగా ప్లేస్మెంట్ డ్రైవ్.- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.




భీమవరం నవంబర్ 10 (శ్రీ చక్ర)నరసాపురంలోని శ్రీ సూర్య డిగ్రీ కాలేజ్ నందు నవంబర్ 13న నిర్వహించే మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ ను నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారుసోమవారం భీమవరం కలెక్టరేట్ వీజిఆర్ఎస్ సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే నరసాపురంలోని శ్రీ సూర్య డిగ్రీ కాలేజ్ నందు ఈ నెల 13వ తారీఖున మెగా ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో సుమారు 13 ప్రముఖ కంపెనీలతో పాటు, మరికొన్ని ఇతర కంపెనీలలో ఉద్యోగఅవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. వివిధ కంపెనీలలో మొత్తం 500 లకు పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతుందని, 18 – 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనుటకు అర్హులన్నారు. కంపెనీల నియమాలను అనుసరించి ఎంపిక చేస్తారని, నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి ఉన్న వారు ఈ లింక్ నందు https://naipunyam .ap.gov .in/ని రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని, ఇతర వివరములకు ఈ క్రింది నెంబర్ల నందు 9502024765,9440838388 సంప్రదించాలని తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి , డిపిఓ బి.రామ్నాథ్ రెడ్డి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి వై.దోస్త్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రెజిల్‌లో సుడిగాలుల బీభత్సం

### ఐదుగురు మృత్యువాత

బ్రసిల్లా,నవంబర్8(ఆర్ఎన్ఎ): దక్షిణ బ్రెజిల్‌లోని ఒక పట్టణంలో కొన్ని ప్రాంతాలను సుడిగాలి తుడిచి పెట్టింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృత్యువాతపడ్డారు. 130 మందికి గాయాలయ్యాయని అధికారులు తెలిపారు. పరానా రాష్ట్రంలోని రియో బోనిటో డో ఇగువాకు అనే మునిసిపాలిటీలో సంభవించిన సుడిగాలి వల్ల కార్లు బోల్తాపడ్డాయి. ఇళ్లు దెబ్బతిన్నాయి అని స్థానిక వాతావరణ శాఖ తెలిపింది. ఈ సుడిగాలికి ఐదుగురు మృతి చెందినట్లు నిర్థారించినట్లు పరానా పౌర రక్షణ శాఖ ఓ ప్రకటనలో నివేదించింది. 30 మందికి తీవ్రగాయాలయ్యాయని, వంద మందికి మాత్రం స్వల్పగాయాలయ్యాయని స్థానిక రెస్క్యూ ఏజెన్సీ తెలిపింది. 14 వేల జనాభా కలిగిన రియో బోనిటో డో ఇగువాకులో గంటకు 180 నుండి 250 కిలోమీటర్ల వేగంతో వీచినట్లు పరానా పర్యావరణ వాతావరణ శాఖ తెలిపింది. ఈ విపరీతమైన గాలుల వల్ల బలగాలు అప్రమత్తమై ఈ తీవ్ర తుఫానుల బారినపడిన నగరాలను . పరానాతోపాటు దక్షిణ రాష్ట్రాలైన శాంటా కాటరినా, రియో గ్రాండేడో సుల్‌లకు కూడా తుఫానులు సంభవించవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది.




# ఆసియా కప్ వివాదం ముగిసినట్టే..! పరిష్కారానికి ప్రత్యేక కమిటీని వేసిన ఐసీసీ..!









భారత్–పాకిస్తాన్ మధ్య తలెత్తిన ఆసియా కప్ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసీసీ ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ పంకజ్ ఖిమ్జీ నేతృత్వం వహించనున్నారు. గతంలో పలు వివాదాల సమయంలో ఆయన మధ్యవర్తిత్వం వహించారు. ఓ నివేదిక ప్రకారం.. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ వివాదాన్ని లేవనెత్తింది. దాంతో ఐసీసీ ఈ వ్యవహారంలో జోక్యం చేసుకొని కమిటీని ఏర్పాటు చేసింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఆసియా కప్‌లో పాక్‌పై భారత్ విజేతగా నిలిచింది. అయితే, పీసీబీ, ఏసీసీ చైర్మన్‌గా ఉన్న మొహ్సిన్ నఖ్వీ ట్రోఫీని ప్రదానం చేసేందుకు వేదికపైకి రాగా.. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ట్రోఫీ తీసుకునేందుకు నిరాకరించాడు.నఖ్వీ పాక్ హోం మంత్రిగా కొనసాగుతుండడంతో ట్రోఫీని అందుకునేది లేదని స్పష్టం చేశాడు. భారత్‌లో ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడంలో ఆయన పాత్రపై అభ్యంతరాలు వ్యక్తం ట్రోఫీని అందుకునేందుకు సూర్య నిరాకరించినట్లు నివేదికలు తెలిపాయి. ఏసీసీ అధ్యక్షుడిగా ట్రోఫీని ప్రదానం చేసే అధికారం తనకు మాత్రమే ఉందని నఖ్వీ స్పందించగా.. ఆ తర్వాత ట్రోఫీ లేకుండానే టీమిండియా సంబురాలు చేసుకుంది. దాంతో నొచ్చుకున్న నఖ్వీ ఆసియా కప్, మెడల్స్‌ను తీసుకెళ్లిపోయారు. ఐసీసీ బోర్డు సమావేశంలో బీసీసీఐ ఈ అంశాన్ని లేవనెత్తింది. సమావేశంలో వాతావరణం స్నేహపూర్వకంగా ఉండగా.. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా వంటి బోర్డులు రెండుదేశాలను శాంతింప చేసేందుకు ప్రయత్నించాయి.ట్రోఫీని వివాదాన్ని పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీని వేసేందుకు అంగీకరించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సమావేశానికి పీసీబీ చైర్మన్ నఖ్వీ సైతం హాజరయ్యారు. భారత్, పాక్ రెండు క్రికెట్ ప్రపంచంలో కీలకమైన సభ్యదేశాలని.. విభేదాలను పరిష్కరించేందుకు ఐసీసీ బోర్డు అంగీకరించదని మీడియా నివేదికలు తెలిపాయి. పాక్ సెనేట్ కీలక సమావేశం వాయిదా పడినందున.. నఖ్వీ చివరి నిమిషంలో దుబాయిలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ట్రోఫీ వివాదాన్ని పరిష్కార బాధ్యతలను ఒమన్ క్రికెట్ బోర్డు చైర్మన్ ఖిమ్జీపై ఉండగా.. రెండుదేశాల బోర్డులతో ఆయనకు సత్సంబంధాలున్నాయి. దాంతో వివాదం సమసిపోతుందని ఐసీసీ భావిస్తున్నది.

# తిలక్ వర్మకు అన్యాయం?

టీమిండియా స్టార్ బ్యాటర్, తెలుగు తేజం తిలక్ వర్మకు జట్టులో అన్యాయం జరుగుతుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో తిలక్ వర్మకు తుది జట్టులో అవకాశం దక్కలేదు. టీమిండియా నయా ఫినిషర్ రింకూ సింగ్ కోసం తిలక్ వర్మను తుది జట్టు నుంచి తప్పించారు. అయితే ఈ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆటగాళ్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాడని మాజీ క్రికెటర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆఖరి టీ20లో తిలక్ వర్మను ఎందుకు పక్కనపెట్టారో అర్థం కావడం లేదని మండిపడుతున్నారు. టీ20 ప్రపంచకప్ సన్నాహకాల్లో భాగంగానే జట్టులో ప్రయోగాలు చేస్తున్నామని, అందరికి అవకాశాలు ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ.. ఈ నిర్ణయాలు సరిగ్గా లేవని విమర్శిస్తున్నారు.అంతర్జాతీయ టీ20ల్లో గతేడాదిగా నిలకడగా రాణిస్తున్న తిలక్ వర్మను తుది జట్టు నుంచి తప్పించడం ఏంటని నిలదీస్తున్నారు. సౌతాఫ్రికా పర్యటనలో సెంచరీలు బాదినా.. ఆసియా కప్ 2025లో పాకిస్థాన్‌పై తీవ్ర ఒత్తిడిలో మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడిన ప్లేయర్‌కే తుది జట్టులో చోటు లేకపోతే.. ఆటగాళ్ల మైండ్ సెట్ ఎలా ఉంటుందని, అసలు వారికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.ఓపెనర్లు మినహా మిగతా బ్యాటర్లు ఏ స్థానంలోనైనా ఆడాలని సూర్య చెప్పిన మాటలను కూడా తప్పుబడుతున్నారు. ఇది ఆటగాళ్లపై మానసికంగా ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. బ్యాటర్లతో మ్యూజికల్ ఛైర్ ఆడితే టీమిండియా తీవ్రంగా నష్టపోతుందని అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతానికి ఫలితాలు సానుకూలంగా



ఉండటంతో ఎవరూ గంభీర్ నిర్ణయాలను ప్రశ్నించడం లేదని, కానీ వైఫల్యం ఎదురైనప్పుడు దుమ్మెత్తి పోస్తారని హితవు పలుకుతున్నారు.అంతర్జాతీయ క్రికెట్‌లో ఒకే ఒక్క ఫార్మాట్ ఆడే తిలక్ వర్మకు రెస్ట్ ఇవ్వడం ఏంటని? కనీసం బౌలింగ్ కూడా చేయని ఆటగాడిని రెస్ట్ పేరిట పక్కన పెట్టారని విమర్శిస్తున్నారు. టీ20 ప్రపంచకప్ జట్టు నుంచి తిలక్ వర్మను తప్పించే ప్రయత్నం జరుగుతుందా? అని సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే శుభ్‌మన్ గిల్ కోసం సంజూ శాంసన్‌ను జట్టు నుంచి తప్పించారని, ఇప్పుడు తిలక్ వర్మను అలానే సైడ్ చేసే ప్రయత్నం చేస్తున్నారా? అని మండిపడుతున్నారు. బ్యాటర్లకు ఖచ్చితమైన బ్యాటింగ్ పొజిషన్ లేకుంటే ఎలా రాణిస్తారని ప్రశ్నిస్తున్నారు.శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ విఫలమైనా వరుస అవకాశాలు ఇస్తున్న మేనేజ్‌మెంట్ ఇతర ఆటగాళ్ల విషయంలో మాత్రం భిన్నంగా ప్రవర్తిస్తుందని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సిరీస్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడిన తిలక్ వర్మకు మూడు సార్లు బ్యాటింగ్ చేసే అవకాశం దక్కింది. కానీ ఈ మూడు మ్యాచ్‌ల్లో తిలక్ వర్మ 0, 29, 5 పరుగులే చేశాడు.

# చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ.. కెప్టెన్ రికార్డ్ బద్దలు!

టీమిండియా స్టార్ ఓపెనర్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో బంతుల పరంగా అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న ఆఖరి మ్యాచ్‌లో అభిషేక్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో సూర్యకుమార్ యాదవ్ రికార్డ్‌ను బ్రేక్ చేశాడు.అభిషేక్ శర్మ 1000 పరుగులు చేసేందుకు 528 బంతులు ఆడాడు. ఈ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత సూర్యకుమార్ యాదవ్(573 బంతులు), ఫిల్ సాల్ట్(599), గ్లేన్ మ్యాక్స్‌వెల్(604), ఆండ్రూ రస్సెల్, ఫిన్ అలెన్(609) అభిషేక్ శర్మ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.ఇన్నింగ్స్‌ల పరంగా మాత్రం అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగంగా 1000 పరుగులు చేసిన రెండో భారత బ్యాటర్‌గా అభిషేక్ శర్మ నిలిచాడు. 27 ఇన్నింగ్స్‌ల్లో 1000 పరుగులు చేసి కోహ్లీ అగ్రస్థానంలో ఉండగా.. అభిషేక్ శర్మ(28), సూర్యకుమార్ యాదవ్(31), రోహిత్ శర్మ(40) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.వర్షం అంతరాయం కలించిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ మ్యాచ్ ఆగిపోయే సమయానికి 4.5 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 52 పరుగులు చేసింది. ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(16 బంతుల్లో 6 ఫోర్లతో 29 బ్యాటింగ్), అభిషేక్ శర్మ(13 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 23) దూకుడుగా ఆడారు.బెన్ ద్వార్షుయిస్ వేసిన తొలి ఓవర్‌లోనే ఐదు పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గ్లేన్ మ్యాక్స్‌వెల్ నేలపాలు చేయగా.. 11 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో ఇచ్చిన మరో ఈజీ క్యాచ్‌ను ద్వార్షుయిస్ చేజార్చాడు. ఈ రెండు అవకాశాలతో అభిషేక్ చెలరేగాడు. క్యాచ్ వదిలిన మరుసటి బంతికే సింగిల్ తీసి టీ20ల్లో 1000 పరుగుల మైలురాయి అందుకున్నాడు. ఆ తర్వాత భారీ సిక్సర్ బాది జోరు కనబర్చగా.. ప్రతికూల వాతావరణం మ్యాచ్‌కు అడ్డంకిగా మారింది. ఆ తర్వాత భారీ వర్షం కురవడంతో ఆటగాళ్లు డ్రెస్సింగ్ రూమ్‌కే పరిమితమయ్యారు.



# క్రికెటర్స్ కు భారీగా బహుమతులు

ముంబై, నవంబర్ 8, భారత క్రికెట్ జట్టు మహిళల ప్రపంచ కప్ 2025 గెలిచి చరిత్ర సృష్టించింది. టీమ్ ఇండియా ప్రపంచ ఛాంపియన్ కావడంతో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) దాదాపు 40 కోట్ల రూపాయల ప్రైజ్ మనీ అందించింది. అలాగే, భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (ఃఅఅఎ) కూడా భారత జట్టు ఆటగాళ్లకు, సిబ్బంది సభ్యులకు 51 కోట్ల రూపాయల బహుమతిని ప్రకటించిందిభారత్ ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, పలు రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాష్ట్రానికి చెందిన క్రీడాకారులను సత్కరిస్తున్నాయి, వారు భారత ప్రపంచ కప్ జట్టులో సభ్యులుగా ఉన్నారు. టీమ్ ఇండియా క్రీడాకారిణులకు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు కోట్లాది రూపాయల ప్రైజ్ మనీని అందజేస్తున్నారు. శ్రీ చరణి, స్మృతి మంధాన, జెమిమా రోడ్రిగ్స్, రేణుకా ఠాకూర్, రాధా యాదవ్ సహా పలువురు క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయల నజరానాను అందించాయి.

శ్రీ చరణికి ప్రభుత్వ ఉద్యోగం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీమ్ ఇండియా స్టార్ ప్లేయర్, లెఫ్ట్–ఆర్మ్ స్పిన్నర్ శ్రీ చరణిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీ చరణికి ప్రపంచ ఛాంపియన్ అయినందుకు 2.5 కోట్ల రూపాయలు అందజేసింది. దీనితో పాటు 1000 చదరపు గజాల స్థలాన్ని కూడా బహుమతిగా ఇచ్చింది. చంద్రబాబు నాయుడు శ్రీ చరణికి రాష్ట్రంలో గ్రూప్–1 అధికారిగా ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు.

మహారాష్ట్ర ప్రభుత్వం 2.25 కోట్ల రూపాయలు అందించింది

మహారాష్ట్ర ప్రభుత్వం భారత జట్టుకు చెందిన ముగ్గురు క్రీడాకారిణులు, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, స్టార్ బ్యాట్స్ ఉమెన్ జెమిమా రోడ్రిగ్స్, లెఫ్ట్–ఆర్మ్ స్పిన్నర్ రాధా యాదవ్‌కు 2.25 కోట్ల రూపాయలను బహుమతిగా అందించింది. టీమ్ ఇండియా కోచ్ అమోల్ మజుందార్ కూడా మహారాష్ట్రకు చెందిన వారే. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం అమోల్ మజుందార్‌కు 22.50 లక్షల రూపాయల చెక్ అందజేసింది.

శ్రీ చరణి నుంచి స్మృతి మంధాన వరకు ప్రభుత్వాలు ఇచ్చిన ప్రైజ్‌మనీ ఇదే! ఏ రాష్ట్రం ఎన్ని కోట్లు ఇచ్చింది?

క్రాంతి గౌడ్‌కు కూడా సత్కారం


భారత మహిళా క్రికెట్ జట్టుకు చెందిన మీడియం పేసర్ క్రాంతి గౌడ్‌ను మధ్యప్రదేశ్ ప్రభుత్వం సత్కరించింది. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ క్రాంతి గౌడ్‌కు 1 కోటి రూపాయల నజరానాను ప్రకటించారు. సీఎం మోహన్ యాదవ్ క్రాంతి గౌడ్ తల్లిదండ్రులను కూడా సత్కరించారు.

శ్రీ చరణి నుంచి స్మృతి మంధాన వరకు ప్రభుత్వాలు ఇచ్చిన ప్రైజ్‌మనీ ఇదే! ఏ రాష్ట్రం ఎన్ని కోట్లు ఇచ్చింది?

రేణుకా ఠాకూర్‌కు హిమాచల్ ప్రభుత్వం బహుమతి

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు టీమ్ ఇండియాకు చెందిన స్టార్ బౌలర్ రేణుకా ఠాకూర్‌కు మహిళల ప్రపంచ కప్‌లో అద్భుతమైన బౌలింగ్ చేసినందుకు, అలాగే భారత్ ప్రపంచ ఛాంపియన్ కావడంలో భాగమైనందుకు 1 కోటి రూపాయలు అందజేస్తామని ప్రకటించారు. దీనితోపాటు హిమాచల్ ప్రభుత్వం రేణుకాకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చింది. హిమాచల్ ప్రదేశ్‌కు వచ్చిన తర్వాత రేణుకా ఠాకూర్‌ను ఘనంగా సత్కరిస్తామని సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖు అన్నారు. టీమ్ ఇండియా ప్రపంచ కప్ 2025 గెలిచిన తర్వాత హిమాచల్ సీఎం రేణుకాతో ఫోన్‌లో మాట్లాడి విజయంపై అభినందనలు తెలిపారు.

# ఐదో మ్యాచ్ వర్షార్పణం.. టీ20 సిరీస్ విజేతగా టీమిండియా..!



ఆసియా కప్ ఛాంపియన్ భారత జట్టు (మరో పొట్టి సిరీస్ పట్టేసింది. ఆస్ట్రేలియాతో జరగాల్సిన చివరి టీ20 వర్షార్పణం కావడంతో 2–1తో సిరీస్ కైవసం చేసుకుంది టీమిండియా. గబ్బాలో భారత ఇన్నింగ్స్ 4.5 ఓవర్ వద్ద అంతరాయం కలిగించిన వర్షం.. ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు చివరకు ఆటను రద్దు చేశారు. దాంతో.. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో రెండు విజయాలు సాధించిన సూర్యకుమార్ యాదవ్ బృందం విజేతగా నిలిచింది.

# టీ20ల్లో నయా థౌజండ్‌వాలా.. సరికొత్త చరిత్ర సృష్టించిన అభిషేక్..!





టీ20ల్లో వీరబాదుడుకు కేరాఫ్ అయిన అభిషేక్ శర్మ మరో రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియా పర్యటనలో దంచికొడుతున్న అభిషేక్ పొట్టి క్రికెట్‌లో వెయ్యి పరుగుల మైలురాయిని అధిగమించాడు. తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఘనత సాధించిన రెండో భారత బ్యాటర్‌గా ఈ లెఫ్ట్ హ్యాండర్ రికార్డు సృష్టించాడు. టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ 27 ఇన్నింగ్స్‌ల్లో 1,000 రన్స్ పూర్తి చేసుకోగా.. అభిషేక్ 28 ఇన్నింగ్స్‌ల్లో ఈ పొట్టి క్రికెట్‌లో నిలకడగా రాణిస్తున్న అభిషేక్ శర్మ పరుగుల ప్రవాహం కొనసాగుతోంది. ఐపీఎల్ విధ్వంసాన్ని అంతర్జాతీయ మ్యాచుల్లోనూ చూపిస్తున్న అభి.. ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగంగా 1,000 పరుగులు సాధించాడు. కోహ్లి టాప్‌లో ఉండగా.. కేఎల్ రాహుల్ (29 ఇన్నింగ్స్‌లు), సూర్యకుమార్ యాదవ్(31 ఇన్నింగ్స్‌లు), రోహిత్ శర్మ(40 ఇన్నింగ్స్‌లు)లు టాప్–5లో ఉన్నారు. బంతుల పరంగా చూస్తే అభిషేక్‌దే అగ్రస్థానం.ఈ డాషింగ్ బ్యాటర్ 528 బంతుల్లో వెయ్యి పరుగులు అందుకున్నాడు. సూర్యకుమార్ 573 బంతుల్లో, ఇంగ్లండ్ చిచ్చరపిడుగు ఫిల్ సాల్ట్ 599 బంతుల్లో ఈ ఫీట్ సాధించారు. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్ 604 బంతుల్లో, ఆండ్రూ రస్సెల్(వెస్టిండీస్), ఫిన్ అలెన్(న్యూజిలాండ్)లు 609 బంతుల్లో వెయ్యి క్లబ్‌లో చేరారు.

# ఆసియాకప్ ట్రోఫీ వివాదం.. ఐసిసి కీలక నిర్ణయం.

ఆసియాకప్ ఫైనల్ జరిగి నెల రోజులు దాటినా.. టోర్నమెంట్ ట్రోఫీ వివాదం ఇంకా ఓ కొలిక్కి రాలేదు. ఈ టోర్నమెంట్ విజేతగా నిలిచిన భారత్.. ఎసిసి ఛైర్మన్ మోసిన్ నఖ్వీ నుంచి ట్రోఫీని అందుకొనేందుకు భారత క్రికెట్ జట్టు తిరస్కరించింది. నఖ్వీ కూడా ట్రోఫీ తానే ఇస్తానని పట్టుబట్టడంతో వివాదం కాస్త ముదిరింది. అయితే ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు ఐసిసి ముందుకొచ్చింది. శుక్రవారం జరిగిన ఐసిసి బోర్డు సమావేశంలో బిసిసిఐ ఆసియాకప్ విషయాన్ని ప్రస్తావించింది. ఆసియా కప్ ట్రోఫీ తమకు అందేలా చూడాలని ఐసిసిని కోరింది. దీంతో ఐసిసి ఈ సమస్య పరిష్కారం కోసం ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎవరు నిర్లక్ష్యం చేసినా తప్పే: కవిత ంటలవతీబితిబవఎవనిబి మరిన్నివార్తలు వీడియో స్ట్రీమింగ్ సేవలు బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ ఆర్థిక సలహా సేవలు ఆధ్యాత్మిక కంటెంట్ సినిమా టిక్కెట్లు బిసిసిఐ, పిసిబి రెండింటితోనూ సత్సంబంధాలు కలిగిన ఒమన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ పంకజ్ ఖిమ్జీని ఈ కమిటీకి నాయకత్వం వహించనున్నారు. ఐసిసి సమావేశానికి ముందు బిసిసిఐ నఖ్వీకి లేఖ రాసింది. ట్రోఫీ తమకు అందజేయాలని లేఖలో కోరింది. అయితే నవంబర్ 10న దుబాయ్‌లో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ట్రోఫీని తానే అందిస్తానని నఖ్వీ సమాధానం ఇచ్చారు.

# అన్నం గంజిని వేస్ట్ గా పారబోయొద్దు- ఎన్నెన్నో ప్రయోజనాలు




సాధారణంగా అన్నం వండిన తర్వాత గంజిని పారబోస్తుంటాం. ఈ గంజిలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని చాలామందికి తెలియదు. ఇది చర్మ ఆరోగ్యం, జీర్ణక్రియ, శరీరానికి తగినంత ఎనర్జీ వంటి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వీటి ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. 1. మొటిమల నివారణ, చర్మం నిగారింపు: బియ్యం గంజి చర్మాన్ని కాంతివంతం చేయడానికి, మొటిమలను తగ్గించడానికి కొరియన్, జపనీస్ అందాల సంరక్షణలో విస్తృతంగా ఉపయోగిస్తారు. ఇందులో ఉండే విటమిన్లు, అమైనో ఆమ్లాలు మచ్చలను తొలగిస్తాయి. చర్మాన్ని మాయిశ్చరైజ్ గా ఉంచుతాయి. దీన్ని కాళ్లు, చేతులపై అప్లై చేయడం వల్ల చర్మ రంధ్రాలు బిగుతుగా మారి, చర్మ ఆకృతి మరింత మెరుగుపడుతుంది. ముఖ్యంగా వేసవి కాలంలో బియ్యం గంజి తాగడం వల్ల శరీరానికి తేమ అందుతుంది. ఇందులో ఉండే స్టార్చ్ శరీరంలో నీటిని నిలుపుకోవడంలో సహాయపడుతుంది. ఫలితంగా డీహైడ్రేషన్ బారిన పడటాన్ని నివారించవచ్చు. ఇది సహజ ఎలక్ట్రోలైట్‌గా కూడా పనిచేస్తుంది. హానికారక ఎనర్జీ డ్రింక్స్‌కు మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. 3. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: బియ్యం గంజిలో అధిక మొత్తంలో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది, ఇది ప్రేగులలో మంచి బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇది అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. పులియబెట్టిన బియ్యం గంజి ప్రోబయోటిక్‌గా పనిచేస్తుంది, ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, రోగనిరోధక శక్తిని పెంచుతుంది. రాత్రిపూట బియ్యం గంజిని పులియబెట్టి, ఉదయం నల్ల ఉప్పుతో తాగడం దీనికి సులభమైన మార్గం4. శరీర వేడిని తగ్గిస్తుంది: బియ్యం సహజంగా శరీరాన్ని చల్లబరుస్తుంది. డయాబెటిస్, మెనోపాజ్ లేదా అధిక సూర్యరశ్మి కారణంగా శరీర వేడితో బాధపడేవారికి బియ్యం గంజి చాలా ప్రయోజనకరం. క్రమం తప్పకుండా బియ్యం గంజి తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది. వేడి సంబంధిత అసౌకర్యం నుండి ఉపశమనం లభిస్తుంది. 5. మూత్రనాళ ఇన్ఫెక్షన్ల నుండి ఉపశమనం: మూత్రనాళ ఇన్ఫెక్షన్ల వల్ల కలిగే మంటను తగ్గించడంలో బియ్యం గంజి ప్రభావం చూపుతుందని నమ్ముతారు. ఇది విషపదార్థాలను బయటకు పంపి, మూత్రనాళంలో చికాకును తగ్గిస్తుంది. ఉపశమనాన్ని కల్పిస్తుంది. 6. రుతుక్రమ నొప్పిని తగ్గిస్తుంది: రుతుక్రమ సమయంలో తీవ్రమైన తిమ్మిర్లు, ఉబ్బరం, అధిక రక్తస్రావంతో బాధపడే మహిళలకు బియ్యం గంజి ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి పొత్తికడుపు నొప్పిని తగ్గిస్తాయి. 7. సహజ శక్తి వర్ధకం: బియ్యం గంజి శక్తికి సహజ వనరు. ఇందులో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని అందిస్తాయి. అనారోగ్యం నుండి కోలుకుంటున్న వారికి ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది. పోషకాలను తిరిగి నింపి, శరీరానికి తగినంత ఎనర్జీని అందిస్తుంది. వ్యాయామం తర్వాత లేదా అలసటగా ఉన్నప్పుడు ఈ గంజిని తాగడం వల్ల శక్తి స్థాయి పెరుగుతుంది. ' 8. పుష్కలంగా పోషకాలు: వండిన అన్నం గంజిలో విటమిన్ ః1, ః2, ః6 వంటివి పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియ, మెదడు పనితీరుకు అవసరం. అలాగే, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు మొత్తం ఆరోగ్యానికి తోడ్పడతాయి. 9. రక్తపోటును నియంత్రణ: గంజిలోని పొటాషియం శరీరంలో సోడియం స్థాయిని సమతుల్యం చేస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. దీనివల్ల శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుండి రక్షించుకుంటుంది. 10. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది: గంజిలోని అధిక ఫైబర్ కంటెంట్ సులభంగా ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది. మొత్తం జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# పాలు తాగితే గుండెపోటు రిస్క్ పెరుగుతుందా?

గత దశాబ్దాలుగా ఫ్యాట్ అధికంగా ఉన్న పాలు గుండె ఆరోగ్యానికి హానికరమనే అభిప్రాయం అధికంగా ఉంది. ఇవి కొలెస్ట్రాల్‌ను పెంచి ధమనులలో పేరుకుపోతాయని భావించేవారు. అయితే తాజాగా వెలువడిన ఓ కొత్త అధ్యయనం ఈ పాత ఆలోచనను కొంతవరకు మార్చేసింది. ఫుల్-ఫ్యాట్ పాలు గుండెకు నష్టం కలిగించకపోగా.. రక్షణ కూడా ఇవ్వవచ్చని ఈ అధ్యయనం సూచిస్తోంది. ం. ఈ అధ్యయనంలో 1980వ దశకం మధ్యకాలం నుంచి 25 ఏళ్ల పాటు 3 వేల మందికి పైగా వ్యక్తులను పరిశోధకులు అనుసరించారు. యుక్తవయస్సులో పాలు, పాల ఉత్పత్తుల వినియోగం గుండె ధమనులలో కాల్షియం పేరుకుపోవడానికి ఎలా సంబంధం కలిగి ఉందో పరిశీలించడం ఈ అధ్యయనం ముఖ్య లక్ష్యం. ధమనులలో కాల్షియం పేరుకుపోవడం గుండె జబ్బులకు తొలి సంకేతం కావచ్చు. పరిశోధకులు 3,110 మంది పాల్గొనేవారిలో 904 మందిలో కాలక్రమేణా కాల్షియం పేరుకుపోయినట్లు గుర్తించారు. అయితే వారి ఆహారపు అలవాట్లను విశ్లేషించినప్పుడు ఎక్కువ ఫుల్-ఫ్యాట్ పాలు, పెరుగు లేదా చీజ్ తీసుకునే వారిలో ధమనుల నష్టం తక్కువగా కనిపించింది. సాధారణంగా చెప్పాలంటే తక్కువ కొవ్వు లేదా తక్కువ పాల ఉత్పత్తులు తీసుకునే వారితో పోలిస్తే నియమితంగా పూర్తి కొవ్వు పాల ఉత్పత్తులు తీసుకునే వారి ధమనులలో కాల్షియం పేరుకుపోయే అవకాశం తక్కువగా ఉందని పరిశోధకులు కనుగొన్నారు. పాల కొవ్వు అంత ప్రమాదకరం కాదా? పూర్వకాలంలో పాలలోని కొవ్వు కొలెస్ట్రాల్‌ను పెంచి గుండె జబ్బులకు దారితీస్తుందని భావించేవారు. అయితే మానవ శరీరం అంత సరళమైనది కాదు. ఫుల్-ఫ్యాట్ పాల ఉత్పత్తులలో అనేక రకాల కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. వీటిలో కొన్ని ఊఆఒ కొలెస్ట్రాల్‌ను (మంచి కొలెస్ట్రాల్) పెంచేవిగా, ఇన్ఫ్లమేషన్‌ను (వాపు) తగ్గించేవిగా ఉండవచ్చు. ఇవి గుండె ఆరోగ్యానికి చాలా ఆరోగ్య ప్రయోజనం కలిగిస్తాయి. ఎక్కువ పాల ఉత్పత్తులు తీసుకునే వారిలో బాడీ మాస్ ఇండెక్స్ కూడా కొంచెం తక్కువగా ఉన్నట్లు కనుగొనబడింది. దీని అర్థం, పాల ఉత్పత్తులు తినడం వల్ల త్వరగా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల వారు మొత్తం ఆహారంలో అతిగా తినడం) మానేస్తారని పరిశోధకులు భావిస్తున్నారు. నిపుణుల సలహా ఈ అధ్యయనం కేవలం సంబంధాన్ని మాత్రమే చూపుతుంది, కానీ కారణాన్ని నిరూపించలేదు. అంటే, ఫుల్-ఫ్యాట్ పాలు తాగడం వల్ల గుండె నేరుగా ఆరోగ్యంగా ఉంటుందని దీని ద్వారా నిరూపితం కాలేదు. గుండె ఆరోగ్యంపై ఆహారం, జన్యువులు, శారీరక శ్రమ వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. నిపుణులు ఇప్పుడు కేవలం కొవ్వుపై దృష్టి పెట్టకుండా, మొత్తం ఆహారపు నమూనాపై దృష్టి సారించాలని సలహా ఇస్తున్నారు. పాల ఉత్పత్తుల వినియోగం సమతుల్యమైన, పోషకాలు అధికంగా ఉండే ఆహారంలో భాగమై ఉ






# దగ్గు ఉ జలుబుకు చెక్ పెట్టే "అల్లం మురబ్బా".. ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే..!




అల్లం మురబ్బా.. పేరు కొత్తగా అనిపించినా కానీ తింటే మాత్రం మళ్లీ మళ్లీ తినాలి అనిపించడం మాత్రం పక్కా. ఈ తరం వారికి దీని గురించి పెద్దగా తెలియక పోయినా 80, 90వ దశకంలో జన్మించిన వారికి మాత్రం బాగా తెలుసు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో తరచుగా కనిపించే ఈ వంటకంలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లు రెండూ పుష్కలంగా ఉంటాయి. అంతే కాకుండా అల్లం ప్రధానంగా ఉండడంతో దగ్గు, జలుబు, గొంతునొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. సాధారణంగా మురబ్బా అనేది నైరుతి ఆసియా, ఆగ్నేయ ఐరోపాలలో ఎక్కువగా కనిపించే పండు. మొదట్లో వాటితో జామ్ లాంటివి చేసేవారు. అయితే భారతదేశంలో కూడా ఇది పేరొందిన తర్వాత ఉసిరి, మామిడివంటి పండ్లతో చేయడం ప్రారంభించారు. రాను రాను అల్లం కలపడంతో ఇది అల్లం మిఠాయి, జింజర్ క్యాండీ, అల్లం మురబ్బా పేర్లతో ప్రాచుర్యంలోకి వచ్చింది. పిల్లలు, పెద్దలు ఇద్దరికీ ఇష్టపడే ఈ అల్లం మురబ్బాను ఇంట్లోనే సులభంగా, శుభ్రంగా తయారు చేసుకోవచ్చు. కేవలం నాలుగు సాధారణ పదార్థాలతో తయారవుతూ.. ఆరోగ్యానికి కూడా మేలు చేసే ఈ వంటకం తయారీకి ఏమేం పదార్థాలు కావాలి, ఎలా తయారు చేసుకోవాలో మీకోసం ప్రత్యేకంగా..కావాల్సిన పదార్థాలు.. అల్లం ముక్కలు - 1 కప్పు బెల్లం -్వా కప్పు పంచదార -్వా కప్పు యాలకుల పొడి - 1 టీ స్పూన్ కొద్దిగా నిమ్మరసం లేదా తేనె - రుచి కోసంతయారీ విధానం.. ముందుగా అల్లాన్ని శుభ్రంగా కడిగి, పై పొట్టు తీసేయాలి. ఆ తర్వాత చిన్న, సన్నని ముక్కలుగా కట్ చేసుకోవాలి. ( అల్లం ఎక్కువగా పాతది కాకుండా, కొద్దిగా మృదువుగా ఉన్నది తీసుకుంటే పేస్ట్ బాగా వస్తుంది) మిక్సీలో పంచదార వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. అదే మిక్సీలో అల్లం ముక్కలు, బెల్లం తురుము, పంచదార పొడి వేసి మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. ( ఈ సమయంలో కావాలంటే రుచి కోసం చిటికెడు ఉప్పు వేసుకోవచ్చు ) ఇక పాన్‌లో కొద్దిగా నీరు పోసి.. ఆ పేస్ట్‌ను అందులో వేసి మెల్లగా కలుపుతూ ఉంచాలి. యాలకుల పొడి వేసి, ముదురు పాకం వచ్చేవరకు మరిగించాలి. సాధారణంగా ఇది 15-20 నిమిషాలు పడుతుంది. కొద్దిగా పాకాన్ని నీటిలో వేసి పరీక్షించండి. అది ముద్దలా కట్టుకుంటే, పాకం సిద్ధమైందని అర్థం. పాకం సిద్ధమైన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, ఒక చల్లని ప్లేట్‌లో చక్కెర పొడి చల్లి, పాకాన్ని వేసి సమంగా స్ప్రెడ్ చేయాలి. చివరిగా పాకం కొద్దిగా చల్లారిన తర్వాత మీకు నచ్చిన ఆకారాల్లో కట్ చేసుకుని, పూర్తిగా చల్లారిన తర్వాత గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేసుకోవాలి. ఫ్రిజ్‌లో ఉంచితే 2 నెలల వరకు నిల్వ ఉంటుంది. ంటలవతీబితిబవఎవనిబి ఆరోగ్య ప్రయోజనాలు.. అల్లం మురబ్బా జీర్ణక్రియకు సహాయపడుతుంది. వాంతులు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలను తగ్గిస్తుంది. శరీరానికి ఉష్ణం ఇవ్వడం ద్వారా చలికాలంలో రక్షణగా ఉంటుంది. సహజ శక్తిని పెంచే ఈ వంటకం.. బెల్లం, అల్లం కలయికతో రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిని మెరుగుపరుస్తుంది.

# లివర్ ఆరోగ్యాన్ని పెంచే బెస్ట్ డ్రింక్స్..టాక్సిన్లు క్లీన్..!!



కాలేయం శరీరంలో కీలకమైన భాగం. మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముఖ్యంగా లివర్ ఆరోగ్యంగా ఉండాలి. కానీ, మద్యపానం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల కాలేయంలో అనేక సమస్యలు వస్తు న్నాయి. ముఖ్యంగా ట్యాక్సిన్స్ పేరుకుపోయి కాలేయం ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. కాలేయం సరిగ్గా పనిచేయనప్పుడు, మొత్తం ఆరోగ్యం దెబ్బతింటుంది. కాలేయానికి ఎప్పటికప్పుడు శక్తిని అందిస్తూ శుభ్రం చేయటానికి మన ఇంట్లోనే బెస్ట్ డ్రింక్స్ ఉన్నాయి. వీటి ద్వారా లివర్ ను పూర్తిగా ఆరోగ్యవంతంగా ఉంచుకొనే అవకాశం ఉంటుంది.కాలేయం మన రక్తం నుండి విషాన్ని, వ్యర్థాలను తొలగించి ఇది మనల్ని ఆరోగ్యంగా ఉంచు తుంది. కాలేయ ఆరోగ్యానికి బీట్‌రూట్ రసం సహాయపడుతుంది. ఇందులో ఉన్న యాంటీ ఆక్సి డెంట్లు, బీటాలైన్స్ కాలేయాన్ని ఆక్సీకరణ ఒత్తిడి, వాపు నుండి రక్షిస్తాయి, అలాగే నైట్రేట్స్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గిస్తాయి. బీట్‌రూట్ రసం దానిలోని పోషక విలువలు, కొవ్వు తగ్గించే లక్షణాల వల్ల కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఫ్యాటీ లివర్ వ్యాధికి కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. మితంగా కాఫీ తాగడం వల్ల ఫైబ్రోసిస్, సిర్రోసిస్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు. గ్రీన్ టీ కాలేయానికి మేలు చేస్తుంది, ఎందుకంటే దీనిలోని యాంటీఆక్సిడెంట్లు కొవ్వు పేరుకుపోవడాన్ని, మంటను తగ్గించడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ తాగడం వల్ల కాలేయ పనితీరు మెరుగుపడుతుంది.అదే విధంగా అల్లంలో ఉండే శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు శరీరంలోని వాపును తగ్గించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా అల్లం టీ సేవించడం ద్వారా కాలేయంలో పేరుకు పోయిన కొవ్వును కరిగించే ప్రక్రియ వేగవంతమవుతుంది. రోజు ఒకసారి అల్పాహారానికి ముందు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇక.. అదే విధంగా ఉసిరి లో విటమిన్ అ అధికంగా ఉంటుంది. ఇది కాలేయ కణాల పనితీరును మెరుగుపరచడంలో దోహదపడుతుంది. రోజూ ఉదయం ఖాళీ కడుపుతో ఉసిరి రసం తీసుకుంటే కాలేయాన్ని శుభ్రంగా ఉంచేందుకు ఉపయో గపడుతుంది. వెచ్చని పాలలో కొద్దిగా పసుపు కలిపి తాగడం వల్ల కాలేయ కణాల పునరుత్పత్తి వేగంగా జరుగుతుంది. ఇది శరీరాన్ని శుద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. నిద్రకు ముందు ఇది తాగితే మరింత ప్రయోజనం ఉంటుంది. అయితే, లివర్ కు సంబంధించి ఎలాంటి సమస్య కనిపించినా వైద్యుడిని సంప్రదించటం అవసరం.




# పెద్ది సాంగ్ రెస్పాన్స్ ఎలా ఉంది?



రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' (ఖీఅ16)పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ అంచనాల మధ్య, సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి" విడుదలైంది. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందన్న ఆసక్తి అందరిలోనూ కనిపించింది. 24 గంటలు గడిచేసరికి, ఈ పాటకు సంబంధించిన గణాంకాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మొదటి 24 గంటల్లో ఈ పాట యూట్యూబ్‌లో ఆకట్టుకునే నంబర్లను నమోదు చేసింది. అన్ని భాషల్లో కలిపి ఈ పాట 29.19 మిలియన్ వ్యూస్‌ను సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇది సౌత్ ఇండియా సినిమా పాటల పరంగా ఒక బలమైన ఓపెనింగ్ అని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ వ్యూస్ ద్వారా 'పెద్ది' సినిమాకు ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. వ్యూస్ మాత్రమే కాదు, లైక్స్ పరంగా కూడా ఈ పాట గట్టిగానే రిజిస్టర్ అయింది. మొదటి 24 గంటల్లోనే "చికిరి చికిరి" సాంగ్ 676.4ఐ (6.7 లక్షలకు పైగా) లైక్స్‌ను దక్కించుకుంది. ఇది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో టాప్ 4వ స్థానం కావడం గమనార్హం. ఈ రేంజ్ నంబర్లకు ప్రధాన కారణం రామ్ చరణ్ అని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన కొత్త రగ్గడ్ లుక్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్స్ విజువల్‌గా పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. చాలా కాలం తర్వాత చరణ్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే డ్యాన్స్ మూమెంట్స్ దొరకడంతో, విజువల్స్‌కు భారీ రెస్పాన్స్ వస్తోంది.అయితే, ఆడియో పరంగా ఇది మిక్స్ డ్ టాక్ ని అందుకుంటోంది. ఇది ఏ.ఆర్. రెహమాన్ మార్క్ సాంగ్ అని, విన్న వెంటనే కాకుండా, వినగా వినగా ఎక్కే (స్లో పాయిజన్) మెలోడీ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. మోహిత్ చౌహాన్ సాఫ్ట్ వాయిస్‌ను ఇలాంటి పక్కా రూరల్ పాటకు వాడటం ఒక కొత్త ప్రయోగం. మొత్తంగా చూస్తే, "చికిరి చికిరి" ఆడియో ఒక ప్రయోగంలా ఉన్నప్పటికీ, రామ్ చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్.. ఆ ప్రయోగాన్ని కూడా సక్సెస్ వైపు నడిపించాయి. ఆడియో విజువల్స్ కలిసి పాటను పెద్ద హిట్ చేశాయి. 2026లో రానున్న సినిమాకు ఈ ఫస్ట్ సింగిల్ ఒక సాలిడ్ బేస్‌మెంట్ వేసిందని చెప్పొచ్చు.



# తనూజకి సపోర్ట్ గా శ్రీజ.. పర్సనల్ టార్గెట్ అంటూ కామెంట్..!

: బిగ్ బాస్ సీజన్ 9లో దమ్ము శ్రీజ ఉన్నన్నాళ్లు హంగామా చేసింది. ఆమె ఐదో వారం వైల్డ్ కార్డ్స్ వచ్చిన తర్వాత ఎలిమినేట్ అయినా కూడా మళ్లీ రీ ఎంట్రీ ఛాన్స్ పట్టేసింది. ఐతే ఆడియన్స్ మాత్రం ఆమె రీ ఎంట్రీ అవసరం లేదని భరణికి ఓటు వేశారు. ఐతే భరణిని హౌస్ లోకి తీసుకెళ్లేందుకే తనని వాడుకున్నారని శ్రీజ బయటకు వచ్చాక ఒక స్పెషల్ వీడియో చేసింది. హౌస్ లో ప్రతి విషయం మీద అవసరం ఉన్నా లేకపోయినా ఆర్గ్యుమెంట్స్ చేస్తుందని శ్రీజ మీద చాలా కంప్లైంట్స్ ఉన్నాయి. అందువల్లే ఆమె రీ ఎంట్రీ ఇస్తున్నా కూడా సేవ్ చేసే వారికన్నా వద్దనుకున్న వారే భరణికి ఓటేశారు. నామినేషన్స్ టైంలో వెళ్లి కళ్యాణ్ ని నామినేట్.. ఐతే హౌస్ లో నామినేషన్స్ టైంలో వెళ్లి కళ్యాణ్ ని నామినేట్ చేసి చెప్పాల్సిన దాన్ని చెప్పిన శ్రీజ తనూజ మీద కూడా ఫైర్ అయ్యింది. ఐతే ఆఫ్టర్ ఎలిమినేషన్ బయట నుంచి ఆట చూస్తున్న శ్రీజ తన డెసిషన్ మార్చుకున్నట్టు కనిపిస్తుంది. నిన్న జరిగిన కెప్టెన్సీ టాస్క్ లో దివ్య తనూజని ఎలిమినేట్ చేయడంపై తనూజకి సపోర్ట్ చేస్తూ దివ్య పర్సనల్ టార్గెట్ తోనే తనూజని తీసిందని. ఆమె తనూజ మీద గ్రడ్జ్ పెట్టుకుందని సోషల్ మీడియాలో కామెంట్ పెట్టింది. తనూజ కు సారీ చెబుతూ దివ్య కావాలనే ఇలా చేసిందని రాసుకొచ్చింది శ్రీజ. దాదాపు నిన్న దివ్య చేసిన పని చూస్తే అందరు కూడా ఇదే క్లారిటీతో ఉన్నారు. తనూజ గురించి అందరు పాజిటివ్ గా చెబుతున్నారన్న ఆలోచనతోనో.. లేక ఆమెను టార్గెట్ చేయాలనే ఉద్దేశ్యమో కాని దివ్య నిన్న ముందు తనూజని సేఫ్ చేస్తానని చెప్పి ఇలా అర్ధాంతరంగా తీసేయడం మాత్రం ఆడియన్స్ కి షాక్ ఇచ్చింది. దివ్య ఏం చేసినా సపోర్ట్ చేసే భరణి కూడా తనూజని తీసినందుకు దివ్య మీద సీరియస్ గా ఉన్నాడు. శ్రీజ సపోర్ట్ తో తనూజ మరింత బలంగా.. మొత్తానికి శ్రీజ సపోర్ట్ తో తనూజ మరింత బలంగా మారుతుందని చెప్పొచ్చు. ఐతే హౌస్ లోకి అగ్నిపరీక్ష ద్వారా కామనర్ గా వెళ్లిన శ్రీజ తనతోటి కామనర్స్ కళ్యాణ్, డీమాన్ పవన్ ఇద్దరికి సపోర్ట్ గా ఉంది. ముఖ్యంగా కళ్యాణ్ అంటే తనకు పర్సనల్ గా ఇష్టం కాబట్టి అతన్ని సపోర్ట్ చేస్తుంది. తాజాగా కెప్టెన్సీ టాస్క్ అయ్యాక తనూజ కి పెట్టడంతో ఈ సీజన్ తనూజ టాప్ ప్లేస్ కి కన్ ఫర్మ్ అనేలా ఇండికేషన్స్ బలంగా మారుతున్నాయి.




# నీతా శర్మ హృదయాలను, మనసులను దోచుకుంది

## – ఆమె అందం 'విషపూరిత మద్యం' లాంటిది!



గాగుల్స్‌లో ఆకర్షణీయంగా, చిలుక-ఆకుపచ్చ రంగులో పరిపూర్ణంగా అందం, ఆత్మవిశ్వాసం మరియు శైలి యొక్క పరిపూర్ణ సమ్మేళనంనీతా శర్మ ఇంటర్వ్యూ క్యారమ్‌లో అందరినీ ఆశ్చర్యపరిచింది. ప్రముఖ చలనచిత్ర మరియు మోడలింగ్ వ్యక్తిత్వం నీతా శర్మ ఇటీవల ఒక ఇంటర్వ్యూ సెషన్‌లో తనను తాను కొత్త లుక్‌లో ప్రదర్శించింది, మీడియా మరియు సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. చిలుక-ఆకుపచ్చ రంగు దుస్తులలో ఆమె శైలి "ఆమె అందం మరియు ఆత్మవిశ్వాసం వాతావరణాన్ని వెలిగించాయి!" అని చెప్పబడుతున్నది. నీతా ట్రెండీ గాగుల్స్ జోడించడం ద్వారా ఆమె లుక్‌కు ఆకర్షణీయమైన టచ్‌ను జోడించగా, చిలుక-ఆకుపచ్చ దుస్తులు ఆమె వ్యక్తిత్వాన్ని మరింత హైలైట్ చేశాయి. ఆమె చిరునవ్వు మరియు ఆత్మవిశ్వాసం ఈ రంగులో ప్రకాశించాయి.ఇంటర్వ్యూలో, నీతా తన కెరీర్, రాబోయే ప్రాజెక్టులు మరియు ఆమె శైలిని బహిరంగంగా చర్చించింది. ఆమె ఫిట్‌నెస్, మేకప్ మరియు దుస్తులపై ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, ఆమె వ్యక్తిత్వాన్ని మరింత బలంగా కనిపించేలా ఎలా చేస్తుందో వివరించింది.ఇంటర్వ్యూలోని క్షణాల వీడియోలు మరియు ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అభిమానులు ఇలా వ్యాఖ్యానించారు, "ఆమె కళ్ళలోని మెరుపు, గాగుల్స్ వెనుక ఉన్న స్టైల్ – అవి సరిపోలాయి!" కొంతమంది వినియోగదారులు ఇలా రాశారు, "అందం విషపూరితమైనది కావచ్చు... నీతా దానికి ప్రతిరూపం!" కొంత సమాచారం ప్రకారం, నీతా శర్మ మోడలింగ్‌తో పాటు నటనలోకి అడుగుపెట్టింది. ఆమె సినీ కెరీర్ వివరాలు ఇంకా బహిరంగంగా ప్రకటించబడనప్పటికీ, ఆమె స్టైల్ సెన్స్ మరియు పబ్లిక్ అప్పియరెన్స్‌లు ఆమె బ్రాండ్ విలువను పెంచుతున్నాయని చెప్పడం సురక్షితం.నీతా శర్మతో ఈ ఇంటర్వ్యూ కేవలం సంభాషణ కాదు; ఇది శైలి, విశ్వాసం మరియు అందం యొక్క మిశ్రమం, ఇది ప్రేక్షకులను ఆకర్షించింది. గాగుల్స్ మరియు చిలుక-ఆకుపచ్చ దుస్తులలో, నేటి యుద్ధ రాయల్‌కు నటన మాత్రమే కాదు, లుక్స్, వ్యక్తిత్వం మరియు శైలి కూడా కీలకమని ఆమె నిరూపించింది. నీతా కొత్త ప్రాజెక్టులు క్షితిజ సమాంతరంగా ఉంటాయి మరియు ప్రేక్షకులు ఆమె ఈ ఆకర్షణీయమైన వైబ్‌ను కొనసాగిస్తుందని మరియు ఆమె నటనా జీవితంలో అదే శక్తిని చూపిస్తుందని ఆశించవచ్చు.



# స్టార్ల కాల్షీట్స్ ను డిస్ట్రబ్ చేస్తున్న డార్లింగ్



ప్రకృతిలో ఎక్కడో జరిగే ఓ మూమెంట్ మరెక్కడో జరిగే ఇంకో మూమెంట్ ను డిసైడ్ చేస్తుందని ఓ సినిమాలో డైలాగుంది. ఈ విషయం అక్షరాలా నిజమని చాలా విషయాలు ప్రూవ్ చేశాయి. ఇండస్ట్రీలో సినిమాలు కూడా అంతే. ఓ సినిమా వల్ల మరెన్నో సినిమాలు ఆలస్యమవుతూ ఉంటాయి. ఒక సినిమా ఆలస్యమైతే ఆ ఎఫెక్ట్ మిగిలిన సినిమాలపై పడుతుంది. రాజా సాబ్ వల్ల లేటైన ఫౌజీ, స్పిరిట్ అసలు విషయానికొస్తే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లైనప్ లో పలు ప్రాజెక్టులున్నాయి. ప్రభాస్ చేస్తున్న సినిమాల్లో ఓ మూవీ లేటవడంతో ఆ ఎఫెక్ట్ తన లైనప్ లోని మిగిలిన సినిమాలపై పడింది. మారుతి దర్శకత్వంలో చేస్తున్న ది రాజా సాబ్ షూటింగ్ లేటవడం వల్ల హను రాఘవపూడితో చేస్తున్న ఫౌజి షూటింగ్ లేటైంది. ఈ రెండింటి వల్ల సందీప్ రెడ్డి వంగా స్పిరిట్ కూడా ఆలస్యమైంది.బల్క్ లో కాల్షీట్స్ కోరుతున్న సందీప్ ప్రభాస్ తో కలిసి స్పిరిట్ ను సెట్స్ పైకి తీసుకెళ్లడానికి సమ్మర్ నుంచే సందీప్ రెడ్డి వంగా వెయిట్ చేస్తున్నారు. ప్రస్తుతం రెండు సినిమాలను సమాంతరంగా షూటింగ్ చేస్తున్న ప్రభాస్, స్పిరిట్ సినిమా కోసం తన అన్ని కమిట్‌మెంట్స్ ను పూర్తి చేసుకుని కాల్షీట్స్ మొత్తాన్ని స్పిరిట్ కోసమే కేటాయించాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభాస్ కూడా సందీప్ రెడ్డి వంగాకు హామీ ఇచ్చారు. త్వరలోనే స్పిరిట్ షూటింగ్ మొదలవనుంది. స్పిరిట్ కారణంగా లేటవుతున్న కల్కి2 ఈ కారణంతో కల్కి2 షూటింగ్ లేటవుతుంది. ఇప్పటికే నాగ్ అశ్విన్ కల్కి2 స్క్రిప్ట్ వర్క్ ను పూర్తి చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్స ను కూడా ముగించారు. కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్ తో ముందుగా ఈ సీక్వెల్ షూటింగ్ ను మొదలుపెడితే తర్వాత ప్రభాస్ షూటింగ్ లో జాయిన్ అవుతారులే అనుకున్నారు కానీ ఇప్పుడు ప్రభాస్ మరో ఏడాది పాటూ బిజీగా ఉండటంతో కల్కి సీక్వెల్ లేటవుతుందిఆల్రెడీ కల్కి కోసం తన కాల్షీట్స్ ను కేటాయించిన కమల్ హాసన్ ఆ డేట్స్ ను రీసెంట్ గా సైన్ చేసిన తమిళ ప్రాజెక్టులకు కేటాయించగా, అమితాబ్ బచ్చన్ కూడా కల్కి సీక్వెల్ కోసం కేటాయించిన డేట్స్ ను పక్కనపెట్టి మరీ వేరే కమిట్‌మెంట్స్ కు వెళ్లారు. ఫౌజీ, స్పిరిట్ సినిమాలను పూర్తి చేసి ప్రభాస్ తిరిగి కల్కి సీక్వెల్ కోసం డేట్స్ ను కేటాయించినప్పుడు తిరిగి కమల్, అమితాబ్ డేట్స్ ను తీసుకోవాలని మేకర్స్ డిసైడ్ అయ్యారట. కల్కి సీక్వెల్ నుంచి దీపికా పదుకొణె తప్పుకున్న తర్వాత ఆ ప్లేస్ లో మరో హీరోయిన్ ను తీసుకోవడానికి మేకర్స్ ప్రయత్నాలు చేస్తున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**